నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
మంగళవారం 23 జులై 2024 పేజీలు 8

# ప్రజాస్వామ్యాన్ని కాపాడుకున్న ప్రజలు



## కాబట్టే జగన్‌కి ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు
## గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకోవడం సరికాదు
## అసెంబ్లీలో నల్లకండువాలతో నిరసన విడ్డూరం
## ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనడం హాస్యాస్పదం
## జగన్ భవిష్యత్తు అంతా అంధకారమయమే
## బాధ్యత కలిగిన ప్రజాప్రతినిధిగా మలచుకోవాలి
## మంత్రి డాక్టర్ డోలా స్వామి మండిపాటు

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

ప్రజలు ప్రజాస్వామ్యాన్ని కాపాడారు కాబట్టే ఎన్నికల్లో జగన్‌కు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. సోమవారం ఆయన అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ ఐదేళ్ల పాటు రాష్ట్రంలో అరాచక పాలన సాగించిన జగన్‌రెడ్డి మెడలో నల్ల కండువాలు వేసుకుని నిరసన తెలపడం విడ్డూరమని పేర్కొన్నారు. అసెంబ్లీలో అరగంట సేపు కూడా కూర్చోకుండా బయటికి వెళ్లి ప్రజాస్వామ్యాన్ని కాపాడమంటూ నిరసన తెలపడం శోచనీయమన్నారు. ప్రజలు ప్రజాస్వామ్యాన్ని కాపాడబట్టే టిడిపిని గెలిపించి వైసీపీకి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా ఓడించారని గుర్తుచేశారు. కానీ ఇప్పుడు జగన్ మాత్రం ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హోదా తనకు కావాలనడం సిగ్గుచేటన్నారు. నలుగురు ఎమ్మెల్యేలను లాక్కుంటే చంద్రబాబు నాయుడుకు ప్రతిపక్ష హోదా కూడా లేకుండా పోతుందని నాడు అసెంబ్లీలో మాట్లాడిన మాటలు జగన్ మర్చిపోయారా? జగన్ జీవితమంతా మాట తప్పడం మడమ తిప్పడమే అని ఎద్దేవా చేశారు. జగన్ భవిష్యత్తు అంతా అంధకారమయం కావడం వల్లనే నల్లకండువాలతో నిరసన తెలుపుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా పిచ్చి ప్రేలాపనలు మాని బాధ్యత గల ప్రజాప్రతినిధిగా సభ సజావుగా జరిగేందుకు సహకరించాలని మంత్రి డాక్టర్ స్వామి కోరారు.

## 'పిఎం కౌశల్ వికాస్ యోజన'
# పథకం అమలుకు చర్యలేవి
### పార్లమెంట్‌లో ఒంగోలు ఎంపి మాగుంట ప్రశ్న

**సూర్యప్రతినిధి, ఒంగోలు**



పిఎం కౌశల్ వికాస్ యోజన పథకం అమలుకు తీసుకుంటున్న చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. పథకం కింద దేశం, ఆంధ్రప్రదేశ్‌లో యువతకు శిక్షణ కోర్సుల ఏర్పాట్లు, గత అయిదేళ్లలో నమో దైన విద్యార్థులు, సెంటర్లకు కేటాయించిన నిధులు, అవగాహన కార్యక్రమాలకు తీసు కుంటున్న చర్యలేవని ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎంపి మాగుంట అడిగిన ప్రశ్నకు కేంద్ర నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత శాఖ (స్వతంత్ర) సహాయక మంత్రి జయంత్ చౌదరి వివరణ ఇచ్చారు. ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన పథకం కింద దేశంలోని యువత కు శిక్షణ కోర్సులు కల్పించు టకు దృఢమైన వాటాదార్ల వ్యవస్థ స్థాపించబడినట్టు పేర్కొన్నారు. జాతీయ అంతర్జాతీ య సమగ్ర నైపుణ్య అంచనాలను నిర్ధారించడానికి ఆధ్యయనం చేయడానికి జాతీయ నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్ పలు చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. ఈ పథకం కింద అన్ని శిక్షణ కోర్సులు జాతీయ అర్హత రిజిస్టర్ నుండి తీసుకోబడి, పరిశ్రమల సంప్రదింపులతో అభివృద్ధి చేయను న్నట్టు వెల్లడించారు. ప్రజలకు అన్ని మాధ్యమాల ద్వారా, సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వ ప్రైవేటు న్యూస్ ఏజెన్సీస్‌ల ద్వారా తెలియ జేయడం జరుగుతుందని చెప్పారు. గత అయిదేళ్లలో దేశం మొత్తంలో 51,47, 090 మంది ఆంధ్రప్రదేశ్‌లో 31-04-2024 నాటికి 1,13,884 మంది అభ్యర్థులు నమోద య్యారని, నేరుగా జిల్లాలకు నిధులు కేటాయింపు ఉండదని, రాష్ట్రాలవారీగా కేటాయి స్తామని కేంద్రమంత్రి తెలియజేశారు.



## ప్రభుత్వ భూముల ఆక్రమణలపై తహసీల్దార్లకు మందలింపు
## విచారించి చర్యలు తీసుకోవాలని డిఆర్వోకు ఆదేశాలు
## విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు
## బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి హెచ్చరికలు

## భూ ఆక్రమణలు, ఇసుక
# అక్రమ రవాణా అరికట్టాలి

బాపట్ల, మేజర్‌న్యూస్: భూ ఆక్రమణలు, ఇసుక అక్రమ రవాణా పూర్తిగా అరికట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్



అధ్యక్షతన జరిగింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులు వినతిపత్రాల ద్వారా తమ సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌ను వేడుకున్నారు. 83 అర్జీలు నమోదయ్యాయి. తన పరిధిలో ఉన్న వాటికి అక్కడికక్కడే ఆయన పరిష్కార మార్గం చూపారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులతోనూ అప్పటికప్పుడే మాట్లాడి పరిశీలనకు ఆదేశించారు. మరి కొన్నింటిని విచారించాలని సూచించారు. ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతుంటే అధికారులు పట్టించుకో కపోవడం ఏమిటని పలువురు తహసిల్దార్లను జిల్లా కలెక్టర్ మందలించారు. ఆరోపణలపై విచారించి చర్యలు తీసుకోవాలని డిఆర్ఓను ఆదేశించారు. ప్రభుత్వ భూములను సంరక్షించాల్సిన బాధ్యత తహసిల్దార్‌లు, ఆర్డీవోలపై ఉందన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాపట్ల జిల్లాను అభివృద్ధి చేయడానికి ప్రతిపాదించిన ప్రాజెక్టులపై అధికారులు మూడు రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సాగర్‌మాల కింద ఆక్వా పార్కు, హార్బర్లు, బాపట్ల నుంచి చీరాల వరకు టూరిజం హబ్ ఏర్పాటుపై నివేదిక ఇవ్వాలని

మిగతా 3లో



## బకింగ్ హాం కెనాల్ బ్రిడ్జి పెండింగ్ పనులు
# పూర్తి చేయాలి: కలెక్టర్ అన్సారియా

కొత్తపట్నం, ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు టు కొత్తపట్నం రహదారిలోని బకింగ్ హాం కెనాల్‌పై నిర్మించిన బ్రిడ్జిని సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా రహదారులు, భవనాల శాఖ ఇంజనీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా బ్రిడ్జి నిర్మాణం ఎస్టిమేషన్స్, చేపట్టిన పనులు తదితర వివరాలను ఆర్అండ్‌బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో వున్న బ్రిడ్జి సేఫ్టీ వాల్, తదితర పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, ఆర్అండ్‌బి అధికారులను ఆదేశించారు. అనంతరం కొత్తపట్నం మండల కేంద్రంలో చేపట్టి అసంపూర్తిగా వున్న రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించి, పెండింగ్ లో వున్నరోడ్డు నిర్మాణ పనులను, డివైడర్ పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్, అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్అండ్‌బి ఎస్ఈ దేవానందం, ఈఈ గోపినాయక, తహసిల్దార్ హేమంత్ తదితరులు పాల్గొన్నారు.



## 'క్రియాశీలక సభ్యత్వం తీసుకోవాలి'



బాపట్ల టౌన్, మేజర్న్యూస్: రాష్ట్రంలో ప్రజలందరూ జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకోవాలని కోరారు బాపట్ల జిల్లా జనసేన పార్టీదివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు ఈనెల 18 నుంచి 28వ తారీకు వరకు జరుపుతున్న జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్రంలో ఉన్న జనసేన పార్టీ నాయకులకు,వీర మహిళలకు, జన సైనికులకు,ప్రజలకు, దివ్యాంగుల అన్నదమ్ములు, అక్క చెల్లెలు అందరికీ తెలియజేయడమైనది ఈ ఒక్క జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం చేరటం కొరకు మీరు ఇవ్వవలసిన పత్రాలు మీ ఆధార్ కార్డు, మీ ఫోన్ నెంబర్, నామిని ఆధార్ కార్డు, 500 రూపాయలు,మీ ఒక ఫోటో. మీరు కడుతున్న 500 తో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ క్రియాశీలక సభ్యత్వం చేరుతున్న ఒక మనిషికి 1500 రూపాయలు కట్టి మొత్తం 2000 రూపాయలుగా జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం ఇన్సూరెన్స్ బీమా ని ఏర్పాటు చేస్తున్నారు కావున మీకు దగ్గరలో ఉన్న జనసేన పార్టీ సభ్యత్వం కట్టించుకునే వాలంటీర్ ని కలవాలని కోరారు.

## ప్రమోషన్ కోసం కలెక్టరేట్ మెట్లెక్కిన వికలాంగురాలు




బాపట్ల, మేజర్న్యూస్: బాపట్ల జిల్లా కేంద్రం కలెక్టరేట్ లో ప్రతి సోమవారం జరుగు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు చీరాల నియోజకవర్గం వేటపాలెం మండలం దేశాయిపేట గ్రామానికి చెందిన ఎస్. అంజనా దేవి ఐసిడిఎస్ అంగన్వాడి కేంద్రం నందు గత పది సంవత్సరాలుగా ఆయాగా విధులు నిర్వహిస్తూ సంవత్సరం క్రిందట అంగన్వాడీ టీచర్ గా అర్హత పొందిన ఇప్పటివరకు కూడా అదేశాలు జారీ చేయలేదని, కొంతకాలం ఎలక్షన్ కోడ్ అడ్డమొచ్చిందని చెబుతున్నారని, ఏ అధికారి దగ్గరకు వెళ్లిన న్యాయం జరగలేదని కలెక్టరేట్ గ్రీవెన్స్ సెల్ నందు పదోన్నతికై అర్జీ ఇచ్చి మహిళా వికలాంగురాలిగా ఎన్నో ఇబ్బందులు గురవుతున్నానని నా ఈ అర్జీ పట్ల దయ చూపించి త్వరగా పరిష్కరించాలని కోరింది.

## వేద పాఠశాల విద్యార్థులకు వస్త్ర బహూకరణ



బాపట్ల టౌన్, మేజర్న్యూస్: శ్రీ శంకర విద్యాలయంలో విద్యను అభ్యసించే వేద విద్యార్థులకు అమెరికాలో ఉ న్న కావుటూరి కామేశ్వర శర్మ అనూష దంపతులు, మురి కిపూడి విజయ ప్రసాద్ శర్మ - నాగ సుధా కుమారి, చిరం జీవులు నాగశ్రీ ఈశ్వర్, వేదశ్రీ స్వరూప్ వారు సోమ వా రం వస్త్రాలు- భోజన ప్రసాదము వేద విద్యార్థులకు అం దించారు. వీరికి వేద ఆశీర్వచనం వేద పండితులు అందజేశారు.

## శాకంబరి దేవిగా పోలేరమ్మ తల్లి



బాపట్ల టౌన్, మేజర్న్యూస్: బాపట్ల పట్టణం జి బి సి రోడ్డు నందు బాపట్ల గ్రామ అధిష్టాన దేవత శ్రీ పోలేరమ్మ తల్లి దేవస్థానంలో సోమవారం శాకాంబరి దేవిగా అలంకరించారు.ఆదివారం నుంచి బుధవారం వరకు అమ్మవారు అలంకారంలో భక్తులకు దర్శనం ఇస్తారని శ్రీ పోలేరమ్మ తల్లి అభివృద్ధి కమిటీ తెలియజేశారు. భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని పేర్కొన్నారు.

# చట్ట పరిధిలో విచారించి సంతృప్తికర రీతిలో పరిష్కరించాలి: జిల్లా ఎస్పీ



బాపట్ల, మేజర్న్యూస్: ఫిర్యాదిదారుల సమస్యలను సంతృప్తికర రీతిలో పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. జూలై 22న సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాల యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ను ఎస్పీ నిర్వహించారు. బాపట్ల జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన తరువాత మొట్టమొదటి సారిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల ఫిర్యాదులను ఎస్పీ స్వయంగా స్వీకరించి, వారితో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదిదారుల సమస్యలను చట్టపరిధిలో విచారించి సంతృప్తికార రీతి లో పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఆదేశిం చారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఇతర సమస్యలపై 38 మంది ఫిర్యాదీ దారులు వారి సమస్యలను ఎస్పీ కి విన్నవిం చుకు న్నారు. 20 సంత్స రాల క్రితం జరిగిన ప్రమాదంలో రెండు కాళ్లు చచ్చు బడి నడవలేని స్థితిలో ఉన్న అద్దంకి మండలం, సింగరకొండపాలెం గ్రామానికి చెందిన దాచేపల్లి నాగ మల్లేశ్వరి అనే దివ్యంగురాలు తన సమస్యను విన్నవించుకోవడానికి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన సందర్భంగా పోలీస్ అధికారుల ద్వారా ఆమె పరిస్థితి తెలుసుకున్న ఎస్పీ స్వయంగా దివ్యంగురాలి వద్దకు వెళ్ళి ఆమె సమస్యను అడిగి తెలుసుకొని, ఆమె ఇచ్చిన ఫిర్యాదును పరిశీలించారు. వెంటనే సంబంధిత పోలీస్ అధికారికి స్వయంగా ఫోన్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకొని, త్వరిత గతిన సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్, ఇన్స్పెక్టర్ సిహెచ్.సింగయ్య ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దాశరథి 99 వ జయంతి వేడుకలు



బాపట్ల టౌన్, మేజర్న్యూస్: ఎవరు కాకతి! ఎవరు రుద్రమ! ఎవరు రాయలు! ఎవరు సింగన! వెలుగు నేనే! తెలుగు నేనే! అంటూ తెలుగు భాష పై తనకున్న సాధికారతను ధైర్యంగా ప్రకటించుకున్న ఆంధ్ర కవితా సారథి దాశరధి అని రావూరి నరసింహ వర్మ తెలియజేశారు. బాపట్ల సాహితీ భారతీ ఆధ్వర్యంలో జులై 22వ తేదీన బాపట్ల జమేదారు పేటలోని సాహితీ భారతీ కార్యాలయంలో జరిగిన దాశరధి 99వ జయంతి సభకు సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ అధ్యక్షత వహించారు. దాశరధి అగ్ని ధార, రుద్రవీణ, ఆలోచనా లోచనాలు, తిమిరంతో సమరం, వంటి కావ్యాలు రచించారని వారు దాదాపు 300ల పైచి లుకు సినిమాలకు 2000లకు పైగా పాటలు రచించారని వివరించారు. సాహితి భారతి ఉపాధ్యక్షులు మర్రి మాల్యాద్రి రావు మాట్లాడుతూ దాశరథికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డుతో పాటు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు కూడా లభించిందన్నారు. వారు కళా ప్రపూర్ణ ఆంధ్ర ,ఆగ్రా ,శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల డాక్టరేట్ బిరుదులతో సత్కరింపబడ్డారని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ఆస్థాన కవిగా కూడా వారు విరాజిల్లారని ప్రశంసించారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ దాశరధి ఉర్దూ మహాకవి గాలిబ్ రచించిన దీవానా ఏ గాలిబ్ అనే కావ్యాన్ని గాలిబ్ గీతాలు అనే పేర తెలుగులో అనువదించారని తెలియజేశారు. దాశరధి రా రా కృష్ణయ్య ,మదిలో వీణలు మ్రోగే, మనసే కోవెలగా, పాడెద నీ నామమే గోపాలా, విరిసిన వెన్నెలవో, ఓ చెలి కోపమా, రాశాను ప్రేమలేఖలెన్నో, ఏదివిలో విరిసిన పారిజాతమో ,ఏ శుభ సమయంలో, తనివి తీరలేదే, నీలోన నన్నే నిలిపేవు నేడే,వంటి అద్భుత గీతాలు రచించి తెలుగు సినీ సాహిత్యాన్ని సుసంపన్నం చేశారన్నారు. ఈ సభలో పువ్వాడ వెంకటేశ్వర్లు, కస్తూరి.శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామ చంద్రమూర్తి, తదితరులు దాశరధి చిత్రపటానికి పూలమా లలు వేసి ఘన నివాళులర్పించారు.

# సకాలంలో పంటలు బాగా పండి రైతులు అభివృద్ధి చెందాలి

### జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య



నిజాంపట్నం, మేజర్న్యూస్: ఖరీఫ్ సీజన్ రాష్ట్రంలో ఉన్న రైతులకు సకాలంలో వాతావరణం అనుకూలించి పంటలు బాగా పండి రైతులు అభివృద్ధి చెందాలని టిడిపి నాయకుడు, జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య ఆనందం వ్యక్తం చేశారు. సోమవారం నిజాంపట్నం శివారు పసుమర్తిపాలెం లో లాకుల్ దగ్గర ఉన్న గుడ్ వాటర్ ఛానల్ సాగు, త్రాగు నీటి కాల్వకు నీటిని ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే రాష్ట్రంలో సకాలంలో రైతులకు సమృద్ధిగా వర్షాలు పడ్డాయి అన్నారు.రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ నియోజకవర్గంలో రైతులకు వ్యవసాయానికి కావలసిన విత్తనాలు ఎరువులు సబ్సిడీపై సకాలంలో అందించేందుకు సిద్ధం చేశారని చెప్పారు. రైతులకు నాటు వేసిన నాటి నుండి కోత కోసే వరకు కాల్వ చివరి భూములకు నీరు అందించే బాధ్యత మంత్రి తీసుకుంటున్నారని మంత్రితోపాటు నియోజకవర్గంలో ఉన్న టిడిపి నాయకులు అందరం అందుబాటులో ఉండి రైతులకు ఏ ఇబ్బందులు లేకుండా కృషి చేస్తామన్నారు. ఆయన వెంట టిడిపి నాయకులు నాయుడు నరసింహమూర్తి, కూచినపూడి మార్కెట్ యార్డ్ నెంబర్ కొనికి వెంకట్రావు, ఇరిగేషన్ ఐ సి అసిస్టెంట్ నాగమణి, నర్రా పోల్రాజు, మణిదేవ్, లస్కర్ సంటి, టిడిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# కూటమి విజయంలో క్రియాశీలక సభ్యులదే కీలకపాత్ర

### జనసేన పార్టీ వేమూరు నియోజకవర్గం సమన్వయకర్త రాజేష్



భట్టిప్రోలు,మేజర్న్యూస్: కూటమి విజయంలో క్రియాశీల సభ్యులదే కీలకపాత్ర పోషించారని,జనసేన పార్టీ సిద్ధాంతాలు,భావజాలం నచ్చి తన వెంట నడిచే కార్యకర్తలను కన్నబిడ్డల్లా చూసుకునే నాయకుడు పవన్ కల్యాణ్ అని జనసేన పార్టీ వేమూరు నియోజకవర్గం సమన్వయకర్త వూసా రాజేష్ అన్నారు.ఈ నెల18 నుంచి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రారంభమైన నేపథ్యంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కష్టం,ధర్మం తెలిసిన మహోన్నతమైన నాయకుడు పవన్ కల్యాణ్ అంటూ కొనియాడారు.జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యతం అనేది సామాజిక బాధ్యతతో కూడుకున్నదన్నారు.ఏ రాజకీయ పార్టీలో లేనివిధంగా కార్యకర్తల భద్రమైన భవితవ్యం కోసం జనసేనాని ప్రమాద భీమాతో కూడిన సభ్యత్వాన్ని రూపొందించారని పేర్కొన్నారు.అనుకోని ప్రమాదం జరిగినప్పుడు కార్యకర్తలకు, వారి కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందన్న ధైర్యాన్ని ఇవ్వటమే క్రియాశీలక సభ్యత్వ లక్ష్య మన్నారు. గత సంవత్సరంలో సుమారు 6 లక్షలకు పైగా క్రియాశీలక సభ్యత్వాలు నమోదు అయ్యాయని,మొన్న జరిగిన ఎన్నికల్లో కూటమి విజయంలో వీరంతా క్రియాశీలకంగా పనిచేశారన్నారు.ఈ నెల 18 నుంచి ప్రారంభమైన సభ్యత్వ నమోదు 28 వ తారీఖు వరకు జరిగనున్న క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమాన్ని రికార్డు స్థాయిలో విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను ఆయన కోరారు.వైసీపీ ప్రభుత్వ పాలనలో ధ్వంసమైన వ్యవస్థలన్నింటినీ పునర్నిర్మాణం చేసేందుకు అహరహం కృషిచేస్తున్న జనసేనానికి అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని రాజేష్ పేర్కొన్నారు.

## పురపాలక సంఘం తీరు ఇదేనా



బాపట్ల టౌన్, మేజర్న్యూస్: బాపట్ల పట్టణం పురపాలక సంఘం కార్యాలయ భవనం మలమూత్ర విసర్జన చెమ్మతో గోడలు నెమ్మెత్తి ఉన్నాయి. ఆ గదిలోనే శానిటేషన్ అధికారులు ఉండటం గమనార్హం. బాపట్ల పట్టణమంతా పారిశుధ్యం మెరుగుపరుస్తూ విధులు నిర్వహిస్తున్న కార్మికులు వారి కార్యాలయానికి మెరుగుపరచలేని పరిస్థితుల్లో ఉన్నారు. బాత్రూం పైపు లీక్ అయ్యి కార్యాలయం వెనుక పారుతూ దుర్గం ధం వెదజల్లుతుంది. దానికి తోడు కాల కృత్యాలకు వాడుకునే నీరు కూడా లీక్ అవుతూ వస్తున్న నీరుని చెట్లకు మలిచారు. ఈ సమస్యపై అధికారులు స్పందించి మరమ్మత్తులు చేయాలని ప్రజలు, కార్యాలయ సిబ్బంది కోరుతున్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ



బాపట్ల, మేజర్న్యూస్: గురుపౌర్ణిమ పురస్కరించుకొని సోమవారం బావపూరి బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో బాపట్ల శంకర విద్యాలయ ప్రాంగణం లో వేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం 2023-24 సం.లో 10వ తరగతి, సీనియర్ ఇంటర్ పరీక్షలలో ప్రతిభావంతులైన విథ్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేశారు. గురు పూర్ణిమ పురస్కరించుకుని వెదుళ్ళపల్లి గ్రామంలోని వేద పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న వేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భావపురి బ్రాహ్మణ సమాఖ్య కార్యవర్గ సభ్యులు సోమరాజు శ్రీనివాస్, శ్రీకాంత్, కొలను మోహన్, రామారావు, హరనాథ్ శర్మ, నారాయణ, బందా బాబు, చిలకమర్తి శర్మ, భట్టు, పద్మవల్లి తదితరులు, శంకరవిద్యాలయం తరపున బాబూ నాగేంద్ర, చలపతిరావు, భుజగేంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.





# బీసీ గురుకుల పాఠశాల సమస్యలను మంత్రి అనగాని దృష్టికి తీసుకెళ్తాం

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాంపట్నంలోని మహాత్మ జ్యోతి పూలే బీసీ సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను టిడిపి నాయకులు జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య సోమవారం పాఠశాలను పరిశీలించారు. తరగతి గదులను, వసతి గృహంలోనూ విద్యార్థుల భోజనం గదులు, కిచెన్ గదులు, విద్యార్థులకు పెట్టే ఆహారాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు గురుకుల పాఠశాలను సందర్శించి పరిశీలించటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు టాయిలెట్స్ అధ్వానంగా ఉన్నాయని, భోజనం తయారు చేసే గదులు పై స్లాబ్ పెచ్చులు ఊడి కిందపడి అధ్వానంగా తయారైందన్నారు. స్కూల్ ఆవరణలో వర్షం కురిస్తే నీరు నిల్వ ఉండి డ్రైనేజీ వెళ్లే మార్గం లేక ఆ ప్రాంతమంతా దుర్వాసనతో విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుందని, అంతేగాక విద్యార్థులకు తాగునీటి సమస్య ఎక్కువగా ఉందన్నారు. ఈ సమస్యలన్నీ మంత్రి అనగానే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా చూస్తామన్నారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట టిడిపి నాయకులు నాయుడు నరసింహమూర్తి, నర్రా పుల్రాజు, కూచిపూడి మార్కెట్ యార్డ్ నెంబర్ కొనికి వెంకటేశ్వరరావు, మణిదీప్, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఒంగోలులో 5వ రోజు 'డొక్కా సీతమ్మ' నిత్య అన్నదానం

### జడ బాల నాగేంద్రయాదవ్‌ను అభినందించిన నాగబాబు



ఒంగోలు, మేజర్‌న్యూస్: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సూచనలతో ఒంగోలు నగరంలో 'డొక్కా సీతమ్మ' అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్న జడ బాల నాగేంద్ర యాదవ్‌ను సోమవారం జనసేన కేంద్ర కార్యాలయంలో జనసేన అగ్ర నాయకులు కొణిదల నాగబాబు అభినందించారు. మీరు చేస్తున్న ఈ బృహత్తర కార్యక్రమం చాలా గొప్పదని జనసేన నాయకులందరూ కూడా సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ పార్టీకి ప్రజలకు సేవలు అందించాలని తెలిపారు. కొణిదల నాగబాబు జడ బాల నాగేంద్ర యాదవ్ భుజం తట్టి పార్టీ మీకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. అందరూ కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలు చేసి పార్టీకి మంచి పేరు వచ్చేలా చేయాలని తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగించాలన్నారు. ఒంగోలు నియోజకవర్గంలో క్రియాశీలక సభ్యత్వాలను విరివిగా నిర్వహించాలని, అలాగే జనసేన వారికి ప్రజలకు సభ్యత్వ నమోదు వివరాలు తెలిపి భారీ సంఖ్యలో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ కాటా సుధాకర్ నాయుడు, మెట్ల రామకృష్ణ, పార్సకోటయ్య తదితరులు కొణిదల నాగబాబును కలిశారు. ఐదవ రోజు సోమవారం డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమానికి అతిథిగా బిజెపి నాయకులు మట్ట రాజా వచ్చి రూ.25వేల ఆర్థికసహాయాన్ని అందించారు.

## ఉపాధి కూలీలకు వేతనాలు చెల్లించాలని వినతి

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉపాధి కూలీలకు వెంటనే వేతనాలు చెల్లించాలని సిఐటియు నాయకులు ఏపీవో అధికారికి, మండల ప్రజా పరిషత్ సీనియర్ అసిస్టెంట్ అధికారికి సోమవారం వినతి పత్రాలు అందజేశారు. ఉపాధి కూలీలకు 15 రోజులకు ఒకసారి వేతనాలు చెల్లించాలని చట్టం చెబుతున్నప్పటికీ 45 రోజుల నుండి కూలి పనులు ఆపివేశారని వేతనాలు కూడా చెల్లించలేదని తెలిపారు. అధికారులు స్పందించి ఉపాధి కూలీలకు వెంటనే వేతనాలు చెల్లించాలన్నారు. ప్రతి ఉపాధి కూలికి రోజుకు 600 కూలి వచ్చినట్లుగా 200 రోజులు పని దినాలు కల్పించాలని తెలిపారు. పనులు లేని సమయంలో నిరుద్యోగ భృతి అందించి వారి కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. బడ్జెట్లో 2,5 లక్షల కోట్లు ఉపాధి పనులకు కేటాయించి వెంటనే ఉపాధి పనులు చేపట్టాలని సిఐటియు నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వి.మోజెస్, టి.రాము, యానాది, మీరాసు, బుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## గంగవరంలో కోలాట ప్రదర్శన



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో దర్శి రోడ్డులోని హరిహర సుత అయ్యప్ప స్వామి దేవస్థానం సన్నిధిలో గురు పౌర్ణమి సందర్భంగా తూర్పు గంగవరం గ్రామానికి చెందిన పోలేరమ్మ తల్లి కోలాట సమాజం ఆధ్వర్యంలో మహిళలు కోలాట ప్రదర్శన చేశారు. హరిహర సుత అయ్యప్ప స్వామి ఆలయ ప్రధాన అర్చకులు స్వామి డాక్టర్ స్వామివారిని ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. కోలాట ప్రదర్శన తిలకించటానికి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చారు.

# ప్రజల ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

### పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ దామోదర్




సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: పోలీస్ స్టేషన్‌లకు వచ్చే ప్రతి ఒక్క ఫిర్యాదుదారుల పట్ల బాధ్యతయుతంగా వ్యవహరించి, సమస్య తక్షణ పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ సూచించారు. పోలీస్ స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి సంతనూతలపాడు పోలీస్ స్టేషన్‌ను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. మొదటగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న వివిధ కేసులకు సంబంధించిన వాహనాలను పరిశీలించి, స్టేషన్‌లోని సిబ్బంది వివరాలు, రికార్డుల నిర్వహణ, పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు జరిగే ప్రాంతాలు, శాంతిభద్రతలు, అసాంఘిక కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో లా ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేసారు. పోలీస్ స్టేషన్‌లో పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని వాటిని త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని, చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలపై కట్టడికి పటిష్ట చర్యలు తీసుకోవాలని, రికార్డుల నిర్వహణ విషయంలో, విధి నిర్వహణలో అలసత్వం వహించకుండా సిబ్బంది విధులు నిర్వర్తించాలని, విజిబుల్ పోలీసింగ్ విధిగా నిర్వహించాలని, శాంతిభద్రతల పరిరక్షణలో రాజీపడవద్దని తెలిపారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని, ఫిర్యాదు చేయడానికి వచ్చే బాధితుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని, వారి యొక్క సమస్య తెలుసుకొని వెంటనే విచారణ చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. విధినిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లా ఎస్పీ వెంట సంతనూతలపాడు ఎస్సై యం.దేవకుమార్, సిబ్బంది ఉన్నారు.




## భూ ఆక్రమణలు, ఇసుక అక్రమ రవాణా అరికట్టాలి




మొదటి పేజీ తరువాయి తెలియజేశారు. చిన్నగంజాం ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు ప్రతిపాదనలు పంపాలన్నారు. అలాగే చీరాలలో మెగా టెక్స్ టైల్స్ పార్కు అభివృద్ధి, రైల్వే ఓవర్ బ్రిడ్జి, రైల్వే అండర్ పాస్‌ల నిర్మాణం ఏఏ ప్రాంతాలలో అవసరమో వాటిపై నివేదిక ఇవ్వాలన్నారు. సంబంధిత నివేదికలు స్థానిక పార్లమెంట్ సభ్యులు ద్వారా కేంద్ర ప్రభుత్వం దృష్టికి వెళ్తాయని చెప్పారు. పత్రికలలో ప్రచురితమయ్యే కథనాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను గుర్తించాలని సూచించారు. సిసిఆర్‌సి కార్డుల జారీలో అధికారులు నిర్లప్తం చేయరాదని జిల్లా సంయుక్త కలెక్టర్ బి.సుబ్బారావు అన్నారు. తహసిల్దార్లు చిత్తశుద్ధితో పనిచేయాలని, సమస్యలపై వచ్చే ఫిర్యాదులను పరిశీలించి వాటికి తక్షణమే పరిష్కార మార్గం చూపాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, బాపట్ల ఆర్డీవో జి రవీందర్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అబద్ధపు కథనాలు నమ్మే స్థితిలో ప్రజలు లేరు: మండువ లావణ్య



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఇద్దరు రౌడీషీటర్లు మధ్య గ్రూపు తగాదాల వలన జరిగిన సంఘటనను బూచీగా చూపి అవినీతి పత్రికలో అబద్ధపు కథనాలను ప్రచారం చేయించి జగన్‌రెడ్డి రాష్ట్ర ప్రతిష్టను మంటగలుపుతున్నారని ఒంగోలు పార్లమెంట్ తెలుగు మహిళ కార్యదర్శి మండువ లావణ్య ధ్వజమెత్తారు. తన పత్రికలో తప్పుడు కథనాలను ప్రచారం చేయడం అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం కాదా? ఈ విధమైన అబద్ధపు ప్రచారం నీలి మీడియాకు మంచి పద్ధతి కాదని రాష్ట్రానికి పెట్టుబడులను అడ్డుకుంటే యువత మీకు తగిన విధంగా బుద్ధి చెబుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం 11 స్థానాలకు పరిమితమైన మీరు భవిష్యత్తులో రాష్ట్రంలో పూర్తిగా ఉనికిని కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అధికారం చేపట్టినప్పటి నుంచి రాష్ట్రాన్ని సక్కదిద్దే దిశగా సీఎం చంద్రబాబు నాయుడు అభివృద్ధి సంక్షేమం దిశగా పరుగులు తీస్తుందని చెప్పారు. తమ అయిదేళ్ల పాలనలో రాష్ట్రంలో విధ్వంస పాలన సాగించిన జగన్ అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి ఆర్థికంగా దివాలా తీయించి అప్పుల ఊబిలోకి నెట్టేశారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో 40 రోజుల చంద్రబాబు పాలనపై ఏ విధమైన ఆరోపణలు చేసే అవకాశం లేక, రాష్ట్రంలో శాంతి భద్రతలు లోపించాయని దుష్ప్రచారం చేసి పెట్టుబడుదారులను అడ్డుకునే ప్రయత్నం చేయటం దుర్మార్గం కాదా అని తెలియజేశారు.

## పుట్టింటికి వెళ్లిన భార్య రాలేదని ఉరేసుకున్న భర్త

కనిగిరి, మేజర్‌న్యూస్: పుట్టింటికి వెళ్లిన భార్య తిరిగి రాలేదని భర్త ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కనిగిరి పట్టణంలో చోటుచేసుకుంది. ఎస్సై టి.త్యాగరాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కనిగిరి పట్టణంలోని బాదుల్లావారివీధిలో నివాసం ఉండే మూలే బ్రహ్మానంద రెడ్డి(34)కి తర్లుపాడు మండలం పోతలపాడు గ్రామానికి చెందిన భాగ్యలక్ష్మిని నాలుగేళ్ళ కిందట వివాహం చేసుకున్నాడు. ఇటీవల భార్య పుట్టింటికి వెళ్లి తిరిగి రాలేదని మనస్తాపంతో ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని మృతి చెందాడు. ఇంటి తలుపులు బారుగా తెరిచి ఉండడంతో ఎదురింటి వాళ్ళు వెళ్లి ఉరివేసుకొని మృతి చెందడం గమనించారు. మృతుని తల్లి సుశీల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై త్యాగరాజు తెలిపారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికి గాయాలు



కందుకూరు,మేజర్‌న్యూస్: రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో సోమవారం ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. వలేటివారిపాలెం మండలంలోని బొంతవారి పాలెం గ్రామం వద్ద 167 బి జాతీయ రహదారిపై రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొట్టాయి .ఈ ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలు కాగా మరొకరికి స్వల్ప గాయాలు అయ్యాయి. పోలేటివారిపాలెం మండలం బంగారక్కపాలెం గ్రామస్తుడు కందుకూరులో పని ముగించుకొని స్వగ్రామానికి వస్తున్నాడు .ఇదే క్రమంలో బొంతవారిపాలెం గ్రామంలో బేల్దారి పనులు ముగించుకొని కందుకూరు వైపు వస్తున్న చెర్లోపాలెం గ్రామస్తుడు ఒకసారి గా హైవే మీదకు రావడంతో ఎదురుగా వచ్చిన మోటార్ సైకిల్ ఒకసారిగా ఢీకొన్నాయి. తీవ్ర గాయాలైన వారిని 108 వాహనంలో కందుకూరి ఏరియా వైద్యశాలకు తరలించారు.

# జీవో 107 108 రద్దు కొరకు ఇండియా కూటమి నేతలు అర్జీ దాఖలు

బాపట్ల, మేజర్‌న్యూస్: ఇండియా కూటమి ఆంధ్రప్రదేశ్ బాపట్ల జిల్లా పార్టీల నేతలు సోమవారం బాపట్ల జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ను కలిసి నాటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆమోదించి అమలు చేసిన జీవో నెంబర్ 107,108 లను ప్రస్తుత చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వము తక్షణమే రద్దు చేసే విధముగా ప్రభుత్వానికి నివేదించవలసిందిగా విజ్ఞాపన పత్రం అందజేశారు. అనంతరం సమాజవాది పార్టీ జిల్లా అధ్యక్షులు మేధ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలు నడప బడుటకు కావలసిన ఫండింగ్ లో 60 శాతం కేంద్ర ప్రభుత్వము 40 శాతం రాష్ట్ర ప్రభుత్వము భరిస్తున్నాయి అని తెలియజేస్తూ ప్రజల పన్ను లు ద్వారా వచ్చిన ఆదాయంతో నడపబడుతున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో పై జీవో ల ద్వారా ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో 50 శాతం సీట్లు సెల్ఫ్



ఫైనాన్స్, ఎన్ఆర్ఐ కోటాల కింద లక్షలాది రూపాయల కు విక్రయించుట ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అగ్రవర్ణాల పేదల లోని మెరిట్ విద్యార్థులు నష్టపోతు న్నారు. కనుక వెంటనే ఆ జీవోలను రద్దుచేసి పేద మెరిట్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.సిపిఐ బాపట్ల జిల్లా కార్యదర్శి ఉద్యమకారుడు తన్నీరు సింగరకొండ మాట్లాడుతూ నాడు నారా లోకేష్ యువగళం యాత్రలో మాట్లాడుతూ జీవో 107,108 లను తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దుచేసి పేద మెరిట్ విద్యార్థులకు న్యాయం చేస్తామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. సెల్ఫ్ ఫైనాన్స్ ఎన్నారై కోటాలలో మెడికల్ సీట్లను అఫీషియల్ గా12 నుంచి 20 లక్షలకు అన ఫీషియల్ గా పెద్ద మొత్తాలకు అమ్ము కొనుట వలన పేద విద్యార్థులు ఎంతో నష్టపోతున్నారని, వైయస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పేరును ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం గా మార్చట లో ఉన్న ఆసక్తిని చీకటి జీవోలు రద్దు చేయడంలో కూడా చూపించాలని డిమాండ్ చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు ఆట్ల బాలాజీ రెడ్డి మాట్లాడుతూ వైద్య విద్య ను డబ్బుతో ముడి పెట్టడం వలన సమాజానికి ఎం తో నష్టమని జీవోలు తక్షణమే రద్దుచేసి ఆర్థికంగా పేద వారైనా మట్టిలో మాణిక్యాలకు అవకాశాలు కల్పించి వారు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించుట ద్వారా సమాజ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. సిపిఎం పట్టణ కార్యదర్శి శరత్ మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన మేధావులైన విద్యార్థులకు ఈ జీవోలు అభివృద్ధి ప్రతిబంధకాలుగా మారాయని ఆవేదన వెలిబుచ్చారు. సిపిఐ సీనియర్ నాయకులు జై బి శ్రీధర్ మాట్లాడుతూ ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వము గతంలో ఇచ్చిన హామీల ప్రకారము జీవోలను రద్దుచేసి మెరిట్ విద్యార్థు లకు న్యాయం చేయాలని లేని పక్షంలో ఇండియా కూటమి దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమ ములు చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధోనెపూడి రవి, వి సి కె పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు రేగుల గడ్డ చంద్రశేఖర్, సమాజవాది పార్టీ నాయకులు మోర్ల చిన వెంకటేశ్వర రావు, కాండ్రు శరత్ కుమార్, కొమ్మన బోయిన ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలసిన బాపట్ల ఎమ్మెల్యే



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఎస్పీ క్యాంపు కార్యాలయంలో బాపట్లకు విచ్చేసినటువంటి నూతన ఎస్పీ తుషార్ డుడి నీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పూల మొక్కను అందజేశారు. ఎమ్మెల్యే ఎస్పీతో బాపట్ల నియోజకవర్గ సమస్యలపై ట్రాఫిక్ సమస్యల ఇబ్బం దులపై చర్చించారు. నియోజకవర్గంలో శాంతిభద్రతలు పరీక్షణకు సహకరించాలని కోరారు. ఎస్పీ సానుకూలంగా స్పందించి ఎలాంటి ఆటంకాలు లేకుండా తన దృష్టికి వచ్చిన సమస్యలను తీర్చేందుకు కృషి చేస్తానని చెప్పారు.

## చంద్రబాబు సుపరిపాలన చూసి ఓర్వలేని జగన్ రెడ్డి



అమృతలూరు(భట్టిప్రోలు) మేజర్ న్యూస్: రాష్ట్రంలో విధ్వంసకర పాలన సాగుతున్నదని వైసీపీ నేత జగన్మోహన్ రెడ్డి ఆరోపణలు చేయటం విడ్డూరం గా ఉందని టిడిపి నేత ఖై తేపల్లి షాలెంరాజు విమర్శిం చారు.సోమవారం అమృ త లూరులో ఆయన విలేకరుల తో మాట్లాడుతూ ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి విధ్వంసకర పాలన నుంచి ప్రజలు విముక్తి చెంది,చంద్రబాబు నాయుడు సురక్షిత పాలన వైపు అడుగులు వేస్తుంటే దాన్ని తట్టుకోలేక, జీర్ణించుకోలేని వైసీపీ నేత జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో విధ్వంసం సృష్టించాలని చూస్తున్నారని షాలెం రాజు పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్ల పాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పును కూడా గౌరవిం చకుండా రాష్ట్రంలో కులాలు, మతాలు పార్టీల మధ్య విభేదాలు రెచ్చగొట్టేందుకు ప్రయ త్నిస్తున్నారని ఆరోపిం చారు. చంద్రబాబు నాయుడు పాలనకు నిండా నెలన్నర కూడా కాకుండానే ప్రభుత్వంపై ఇస్టానుసారంగా మాట్లాడ టం సమంజసం కాదన్నారు. అసెంబ్లీ సమావేశాలకు వెళ్లే జగన్మోహన్ రెడ్డి శాసనసభ వ్యవహారాలకు విరుద్ధంగా వెళ్లటమే కాక,అక్కడున్న పోలీసు సిబ్బందిని ఇస్టాను సారంగా దూషించటం తగద న్నారు.రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన వైసిపి ప్రభుత్వం ప్రస్తుత తరుణంలో చంద్ర బాబు నాయుడు నాయక త్వంలో రాష్ట్రం పునర్నిర్మాణం వైపు అడుగులు వేస్తున్న దని పారిశ్రామికవేత్త లు ఇప్పుడే రాష్ట్రం వైపు చూస్తున్న తరుణంలో జగన్ రెడ్డి ఓర్చుకోలేక ఢిల్లీ దీక్ష పేరుతో రాష్ట్రాన్ని అతలా కుతులం చేసేందుకు ప్రయత్నిస్తున్నా రని దుయ్యబట్టారు.

## టైక్వాండో విజేతలకు బహుమతి ప్రధానోత్సవం





భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం పల్లికోన లోని నందమూరి తారకరామారావు కళా ప్రాం గణంలో ఆత్మకూరు తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్య ంలో పూర్వ గుంటూరు జిల్లా స్థాయిలో జరిగిన బాలి కల టైక్వాండో పోటీలలో నిజాంపట్నం బాలికల జట్టు ఓవరాల్ ఛాంపియన్ గా ప్రథమ స్థానంలో నిలిచినట్లు, అసోసియేషన్ అధ్యక్షులు పడవల సుబ్బారావు తెలిపారు.టైక్వాండ అకాడమీ తెనాలి రెండవ స్థానం లోనూ,రేపల్లెకు చెందిన ఏపీ సీఎం అకాడమీ మూడవ స్థానంలోనూ నిలిచిందన్నారు. ఓవరాల్ చాంపియన్ సాధించిన క్లబ్బులకు ప్రముఖ పారిశ్రామిక వేత్త, తెలుగుదేశం పార్టీ నాయకులు వేములపల్లి రవికిరణ్ సౌజన్యంతో క్యాష్ ప్రైజ్ లు అందించడం జరిగిందని సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతి థులుగా పాల్గొన్న రెయిన్బో విద్యాసంస్థల యజమాని ఎస్ రవిశంకర్,రేపల్లె పట్టణ జనసేన పార్టీ ఇన్చార్జి రామిశెట్టి మహేష్,పరుచూరి రఘుబాబు కళావేదిక యాజమాన్యం సభ్యులు వేజెండ్ల బసవ పున్నారావు (పెద్దబ్బాయి)లు విజేతలకు పతకాలు,సర్టిఫికెట్లు, నగదు బహుమతులు వారి చేతుల మీదగా అందించారు.ఈ సందర్భంగా పడవల సుబ్బారావు మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా180 మంది బాలికలు పోటీలో పాల్గొనగా అధిక సంఖ్యలో బాలికలకు బహుమతులు అందాయ న్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వేజండ్ల పూర్ణానంద్, జీవి సాంబశివరావు, మాజీ ఎంపీపీ వేజెండ్ల సతీష్,మాజీ గ్రామ సర్పంచ్ లు రాయన ప్రసాదరావు,మండవ రామ కోటేశ్వరరావు,రావూరి ప్రసాద్, వేములపల్లి సోమశేఖర్, ఉపాధ్యాయులు వి సురేష్,ఎండి ఆయూబ్,శేఖర్ బాబుతదితరులు పాల్గొన్నారు.

## పొంచి ఉన్న విపత్తును సమర్ధవంతంగా ఎదుర్కోవాలి

### జిల్లా కలెక్టర్ మురళి



బాపట్ల, మేజర్‌న్యూస్: కృష్ణానది పరివాహక ప్రాంతాలు ముంపునకు గురైతే లంక గ్రామాలలోని ప్రజలను సం రక్షించడానికి సూక్ష్మ ప్రణాళిక రూపొందించు కోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు. కృష్ణానది పరివాహక ప్రాంతాలలోకి వరద వస్తే ముంపునకు గురయ్యే గ్రామాల సంరక్షణ చర్యలపై సోమవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమా వేశం నిర్వహించారు.కృష్ణ నది కరకట్ట గట్లు బలోపే తంగా ఉంటే ప్రజలు క్షేమంగా ఉండొచ్చని కలెక్టర్ తెలిపారు. బలహీనంగా ఉన్న గట్లను గుర్తించాలన్నారు. మరమ్మతు చర్యలకు యుద్ధప్రాతిపదికన అంచనాలు రూపొందించాలని జల వనరుల శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. ప్రకాశం బ్యారేజీ నుంచి నాలుగు లక్షల క్యూసెక్కుల నీరు విడుదలైతే మూడు లంక గ్రామాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉందన్నారు. ఆ గ్రామాలలోని ప్రజలను తరలించడా నికి ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. మొదటి దశలో వృద్ధులు,గర్భిణులు,చిన్నారులను గుర్తించాలన్నారు. అవసరమైన వాహనాలు,బోట్లు, వనరులు సమకూర్చు కోవాలన్నారు. ప్రమాదవశాత్తు రహదారులు, విద్యుత్ వంటి వాటికి నష్టం వాటిల్లితే తక్షణమే పునరుద్ధరిం చడానికి సిద్ధంగా ఉండాలన్నారు తాగునీటి పైప్ లైన్ లు లీకేజీ లేకుండా చూసుకో వాలన్నారు. గృహాల మధ్య వరద, మురుగునీరు నిల్వలేకుండా చూడాల న్నారు. పారిశుద్ధ్య కార్యక్రమా లు వేగంగా చేపట్టడానికి ప్రణాళికలు రూపొందిం చుకోవా లన్నారు. ఇలాంటి సమయంలో అంటువ్యా ధులు ప్రభలకుండా చర్యలు తీసుకోవాల న్నారు.అవసరమైన వైద్య కిట్లు, ఔషధాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వల్లూరమ్మ దేవస్థానానికి రూ.24 లక్షల ఆదాయం



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వల్లూ రు గ్రామములో వేంచేసి ఉన్న శ్రీ వల్లూరమ్మ తల్లి దేవస్థానం నందు సోమవారం భక్తులు సమర్పించిన హుండీలను లెక్కించగా రూ.24,38,0001లు ఆదాయం 147 రోజులకు వచ్చినట్లు దేవాలయ కార్యనిర్వహణ అధికారి బి.రమేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులు సిహెచ్ వేణుగోపాల్, తెనాలి వాసవి సేవా సమితి సభ్యులు, దేవాలయ అర్చకులు, దేవాల య సిబ్బంది పాల్గొన్నట్లు దేవాలయ కార్య నిర్వహణ అధికారి రమేష్ బాబు తెలిపారు.

## జనసేన నేత నాగబాబును కలసిన నాయకులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: జనసేనపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగేంద్రబాబును మం డల జనసేన అధ్యక్షుడు జానపాటి రాజా నియో జకవర్గ జనసేన నాయకులతో మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం మంగళగిరి జనసేన రాష్ట్ర కార్యాలయంలో కలిసి సార్వత్రిక ఎన్నికల్లో కనిగిరి నియోజకవర్గ పరిధిలో కూటమి అభ్యర్థుల విజయానికి చేసిన కృషిని వివరించి నియోజ కవర్గం లోని ఆరు మండలాలకు సంభందించిన ప్రజాసమ స్యలు అభివృద్ధి పనుల గురించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జనసేన అధినేత, ఉపము ఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని అదేవిధంగా జనసేన సభ్యత్వ నమోదును విజయవంతం గా నిర్వహి ంచాలని సూచించారు. జనసేన నేత నాగబా బును కలిసిన వారిలో జిల్లా కార్యదర్శి యలమందల రహిము ల్లా, మండల జనసేన అధ్యక్షులు జానపాటి రాజా, దర్శి ఏడుకొం డలు, బండారు రాజు, ఇండ్ల రమేష్, ప్రవీణ్ కుమా ర్, ఆకుపాటి వెంకటరావు తదితరులు ఉన్నారు.

## దేవస్థానం నిర్మాణానికి లక్షరూపాయల విరాళం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని బోయమ డుగుల పంచాయతీ పరిధిలోని బాలుపల్లి గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థానం భాగస్వామ్యంతో నిర్మిస్తున్న శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానం నిర్మాణానికి డిజిపేట గ్రామానికి చెందిన చెవుల శ్రీనివాసులు యా దవ్ లక్షరూ పాయల విరాళం అందజేశారు. సోమ వారం బోయమ డుగుల సర్పంచ్ బొట్లాచిరంజీవికి లక్షరూపాయల నగదును అందజేయగా బాలుపల్లి గ్రామం తరపున దాత చెవుల శ్రీనివాసులు యాదవ్‌కు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు అదేవిధంగా కలియుగదైవం శ్రీవెం కటేశ్వరస్వామి ఆశీస్సులు ఉం డాలని కోరుకుంటున్నట్లు చిరంజీవి తెలిపారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి నక్కా ఆనందబాబు




భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని తెలుగుదేశం పార్టీ నాయకుడు మహమ్మద్ సలీం కుమారుని పెండ్లి వేడుకలలో మాజీ మంత్రి వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. సోమ వారం రాత్రి జరిగిన పెండ్లి వేడుకల్లో పాల్గొన్న ఆనంద బాబు వధువు మహమ్మద్ సమీర్-వధువు జాస్మిన్ లకు అక్షింతలు వేసి,ఆశీర్వదించారు. ఎమ్మెల్యే తో పాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,గ్రామ పార్టీ అధ్యక్షుడు కుక్కల వెంకటే శ్వరరావు,బట్టు మల్లికార్జునరావు,డొక్కు శ్రీనివాసరావులు, ఆదిన తాండవ కృష్ణ,అబ్దుల్ కలాం,ఇర్ఫాన్ బేగ్,షొహెల్, యడ్ల జయశీలరావు,కే సుందర్ రావు,కంభం సుధీర్, ఆదిన బసవపున్నయ్య,ముస్లిం పెద్దలు, ముస్లిం యూత్, తెలుగుదేశం,జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వికలాంగులను అవమానించిన ఐఏఎస్ అధికారిణి క్షమాపణ చెప్పాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: దివ్యాంగుల్ని అవమానించిన ఐఏఎస్ అధికారిణి స్మిత సబర్వాల్ దివ్యాంగుల సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని దివ్యాంగుల హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాళ్ల మల్లికార్జునరావు డిమాండ్ చేశారు. దివ్యాంగులు అంటే గౌరవం ఉంది అంటూనే దివ్యాంగుల సమాజం అంటే హేళనగా ట్విట్టర్లో అన్న ఐఏఎస్ అధికారిని స్మిత సబర్వాల్ చేసిన కామెంట్స్ దివ్యాంగుల సమాజాన్ని కించపరిచేలా ఉందన్నారు. ఆమె వెంటనే దివ్యాంగుల సమాజానికి బహిరంగ క్షమాపణ చెబుతూ లేక విడుదల చేయాలని లేని పక్షంలో అఖిలభారత దివ్యాంగుల హక్కుల వేదిక ఆధ్వర్యంలో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహిస్తామని దివ్యాంగుల హక్కుల వేదిక సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## సాగర్ జలాల సరఫరాకు అందరూ సహకరించాలి



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: జిల్లాలో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు ముందస్తుగా సాగర్ జలాశయం నుండి నీటి సరఫరా చేశారు. ఈ నీరు జిల్లాలోని త్రిపురాంతకం కురిచేడు దర్శి చీమకుర్తి సంతనూతలపాడు ఒంగోలు తదితర ప్రాంతాల్లోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులకు ముందస్తుగా నీటిని నింపేందుకు సాగర్ నీరు విడుదల చేశారని మధ్యలో నీతి చౌర్యం జరగకుండా త్రిపురాంతకం మండల రెవెన్యూ పోలీస్ అధికారులు సాగర్ కాలువపై ప్రత్యేక బృందాలుగా మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా తాసిల్దార్ శివరామకృష్ణ వరప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ రామకృష్ణ స్థానిక పోలీస్ సిబ్బంది ఎక్కడ అన్నిటిని జరగకుండా మండలంలోని దోపాడు, విశ్వనాథపురం రెగ్యులేటర్ వద్ద పర్యవేక్షణ చేశారు. తాగునీటి కోసం విడుదల చేసిన నీటిని సక్రమంగా చేరవలసిన చోటికి చేరెవరకు ఎవరు కూడా నీటి సరఫరా చేసే విధంగా అధికారులు పర్యవేక్షణ చేయాలని మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ రెవెన్యూ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఎవరైనా నీటిని చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని అందుకు ఎవరు కూడా తొందరపడి తప్పు చేయవద్దని ఆయన అన్నారు.

# కోటి విద్యలు కార్పొరేట్ జాబ్ కే: రామయ్య





కందుకూరు, మేజర్‌న్యూస్: కోటి విద్యలు కూటి కొరకే సామెతను తిరగరాసి "కోటి విద్యలు కార్పొరేట్ జాబ్ కే" సంకల్పంతో విజయపథంలో కాలేజీని నడుపుతున్నామని ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ కరస్పాండెంట్ కంచర్ల రామయ్య పేర్కొన్నారు. సోమవారం రామయ్య ఓపెన్ ఆడిటోరియంలో జరిగిన నూతన బాచ్ ఓరిమెంటేషన్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులు, తల్లిదండ్రులనుద్దేశించి మాట్లాడారు. మారుమూల ప్రాంతమైనా తమ కాలేజీని ఎంచుకున్న వారందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆ నమ్మకం వమ్ము కాకుండా మీ బిడ్డల భవిష్యత్తుకు బంగారు బాటలు పరుస్తామని రామయ్య భరోసా ఇచ్చారు. మెకానికల్, సివిల్ బ్రాంచి విద్యార్థుల కు ఉపాధికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. క్రమ శిక్షణ, ఆటలు- పాటలు, చదువు, ఉపాధి అన్నిటా ప్రకాశాన్ని అగ్ర భాగాన నిలుపుతామని ఆయన స్పష్టం చేశారు. ఎన్‌సిసి చాలా కాలేజీలలో ఉందని, నాలుగేళ్ల స్థాపనలో "ప్రకాశం"విద్యార్థులు రైఫిల్ షూటింగ్, ట్రెక్కింగ్ లో అగ్ర భాగాన నిలిచి తమ కాలేజీ సత్తాను చూపారని విజేతలను ఆయన ప్రశంసించారు. ప్లేస్ మెంట్స్ లో కూడా ప్రత్యేక ప్రణాళిక, శిక్షణతో పట్టణ కాలేజీలకు ధీటుగా ఉద్యోగాలను సాధిస్తున్నామన్నారు.

**సివిల్, మెకానికల్ విద్యార్థులకు అవకాశాలు**

కాలేజీ టెక్నికల్ డైరెక్టరు డాక్టర్ కె. విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్లేస్ మెంట్స్ సాధన తో పాటు అత్యధిక ప్యాకేజీకి ఎంపికయ్యే ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఫైనల్ ఇయర్ విద్యార్థులలో కనీసం రెండంకెల మందికి 10-12 లక్షల ప్యాకేజీ తో ఎంపికయ్యేలా శిక్షణకు సిద్ధం చేశామని డాక్టర్ విజయ్ వెల్లడించారు. కార్పొరేట్ రంగంలో ఉద్యోగ నియామకాల సంక్షోభాన్ని అధిగమించి ఈ సంవత్సరం 85-90 శాతం విద్యార్థులను ఉద్యోగాలకు ఎంపిక చేయించామన్నారు. మెకానికల్, ఎలక్ట్రికల్ సివిల్ విద్యార్థులను హుండాయ్, టీ.వీ.ఎస్ కంపెనీలలో 40 మందికి ఉద్యోగావకాశాలు కల్పించడం విశేషమన్నారు. ఫస్టి యర్ హెచ్‌ఓడి డాక్టర్ సురియా మాట్లాడుతూ విద్యార్థులకు 24 గంటలు విద్యార్థుల సంశయ నివృత్తికి అధ్యాపకులు అందుబాటులో ఉండడం విశేషమన్నారు. సభా నిర్వహణలో మీరావలి, జి. ప్రసాదు డాక్టర్ శైలేష్, హిమబిందు, సులోచన తదితరులు పాల్గొన్నారు. తొలుత ఆఫీసులో నిర్వహించిన పూజా కార్యక్రమంలో విద్యార్థులు-తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పారిశుధ్య పనులు ముమ్మరం చేయాలి

**నగర కమీషనర్ జశ్వంత్ ఆదేశం**



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరపాలక సంస్థ కమీషనర్ కమీషనర్ ఛాంబర్ నందు కాలానుగుణ వ్యాధులు, స్టాప్ డయేరియా, పారిశుధ్య పనులపై అసిస్టెంట్ కమీ షనర్, మునిసిపల్ హెల్త్ ఆఫీసర్, శానిటరీ సూపర్వై జర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు శానిటేషన్, ఎన్విరా న్మెంట్ సెక్రెటరీలతో సమీక్ష నిర్వహించారు. వర్షా కాలంను దృష్టిలో పెట్టుకుని నగరంలో కాలానుగుణ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనులు, కాలువల్లో సిల్ట్ తొలిగించుట ప్రతి రోజు తూ.చా తప్ప కుండా నిర్వహించవలెనని శానిటేషన్ సెక్షన్ అధికా రులను, వార్డ్ శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ సెక్రెటరీ లను ఆదేశించారు. ప్రతి రోజు మునిసిపల్ వర్కర్లు రోడ్లు శుభ్రము చేయుట, కాలువలలో సిల్టు తొలిగిం చుట లాంటి పనులను పర్యవేక్షించాలి, ఎక్కడైనా రోడ్లు శుభ్రముగా లేకపోవుట, కాలువలలో సిల్టు తొలి గించుట లేదని ప్రజల నుండి ఫిర్యాదులు అందిన యడల సంబంధిత శానిటేషన్ అధికారులపై క్రమ శిక్షణ చర్యలు తీసుకొనబడునని హెచ్చరించారు. వర్షా కాలంలో వచ్చు కాలానుగుణ వ్యాధులు ప్రబలకుండా డ్రై డే ప్రతి రోజూ పాటించాలి, లోతట్టు ప్రాంతాలలో మురుగు నీరు నిలువ ఉన్న దగ్గర ఆయిల్ బాల్స్ వేయడం, ఆంటీ లార్వల్ ఆపరేషన్స్ చేయడం, ఫాగింగ్ చేయడం లాంటి చర్యలు తీసుకోవాలని తెలియచేశా రు. కాలువలలో సిల్టులు తీసిన దగ్గర, చెత్త తీసి తడిగా ఉన్న ప్రదేశాలలో బ్లీచింగ్, సున్నం కలిపి చల్లాలని తెలి యచేసారు. పైప్ లీకేజీలు ఉన్న యడల సంబంధిత ఏఈకి సమాచారం ఇవ్వాలని వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ సెక్రెటరీలకు తెలియచేశారు. కాలా నుగుణ వ్యాధులైన డయేరియా, డెంగ్యూ ప్రబలకుం డా ఉండేందుకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరా న్మెంట్ సెక్రెటరీలు నగర ప్రజలకు అవగాహన కల్పిం చాలని తెలియ చేశా రు. నగర ప్రజలు ఇంటి కిటికీలు మూసుకోవడం, ఇం టి పరిసరాలలో మురుగు నీరు నిలవకుండా చూసు కోవడం ద్వారా ఈ కాలానుగుణ వ్యాధుల బారిన పడకుండా ఉండగలరని కమీషనర్ నగర ప్రజలకు తెలియచేశారు.

## నేషనల్ ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్‌కు ఎన్నికైన పేస్ విద్యార్థి



ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కాలేజీలో ఇసిఇ విభాగానికి చెందిన కె.పరంజ్యోతి అనే విద్యార్థి ఎంఎస్ చదివేందుకు యూకెలోని టాప్‌టెన్ యూనివర్సిటీలో ఒకటైన యూనివర్సిటీ ఆఫ్ బ్రిస్టల్‌లో సీటు సాధించడం జరిగింది. దీనికిగాను భారత ప్రభుత్వం అందించే నేషనల్ ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్‌కు ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ ప్రోత్సాహక నగదు బహుమతిగా లక్ష రూపాయలు ఇచ్చి అభినందించారు. దీనితో పాటు కళాశాల ప్రిన్సిపాల్ డా.జివికె మూర్తి, డీన్ అకడమిక్స్ డా.సివి సుబ్బారావు, డీన్ స్టూడెంట్స్ ఎఫైర్స్ డా.ఆర్.వీరాంజనేయులు, డీన్ ప్లానింగ్ అండ్ ఎవల్యూషన్ డా.టి.ఆర్.చైతన్య, ఇసిఇ విభాగాధిపతి డా.ఎం.అప్పారావు, అధ్యాపక సిబ్బంది అభినందనలు తెలియచేశారు

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం చేయాలి

**ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్**



బాపట్ల, మేజర్‌న్యూస్: స్వాతంత్ర దినోత్సవాన్ని జిల్లాలో ఘనంగా జరపాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. స్వాతంత్ర దినోత్సవం నిర్వహణపై జిల్లా అధికారులతో స్థానిక కలెక్టరేట్ లో సోమవారం ఆయన సమావేశం నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వెంకట మురళి, జిల్లా ఎస్పీ తుషార్ డూడీ, జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు కలిసి పోలీస్ కవాతు మైదానాన్ని పరిశీలించారు.స్వాతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. పంద్రాగస్టు రోజున వర్షాలు కురిసినప్పటికీ వేడుకలకు ఆటంకం లేకుండా చూసుకోవాలని అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. వేడుకల నిర్వహణ కొరకు పోలీస్ కవాతు మైదానాన్ని ముస్తాబు చేయాలన్నారు. వేడుకలు ప్రారంభించే జాతీయ పతాకావిష్కరణ, పోలీస్ కవాతు నుంచి జాతీయ గీతాలాపన కార్యక్రమం వరకు చేపట్టే అన్ని అంశాలపై ఆయన క్షుణ్ణంగా సమీక్షించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. వేడుకలలో ఎలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా అభివృద్ధిని చాటి చెప్పేలా శకటాల ప్రదర్శన ఉండాలన్నారు. ప్రజా ప్రతినిధులను ఘనంగా ఆహ్వానించాలన్నారు. వేడుకలకు హాజరయ్యే ప్రేక్షకులు, చిన్నారులకు తాగు నీటి సమస్య రానివ్వరాదన్నారు. వేదిక ఏర్పాటు, అలం కరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఆహుతులను అలరించేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మైదాన ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధితశాఖ అధికారులను ఆయన ఆదేశించారు.స్వాతంత్ర వేడుకలు జయప్రదంగా నిర్వహించడానికి అధికారులంతా సమన్వయంతో అడుగులు ముందుకు వేయాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడీ చెప్పారు. వేడుకలు వైభవంగా జరపడానికి అన్ని విభాగాల అధికారులంతా సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, బాపట్ల ఆర్డీవో జి రవీందర్, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దళిత గిరిజనుల పంట ధ్వంసం చేసిన వారిని అరెస్ట్ చేయాలి

## దళిత నేత నీలం నాగేంద్ర డిమాండ్



ఒంగోలు, మేజర్‌న్యూస్: తాళ్లూరు మండలం చింతలపాలెంలో దళిత, గిరిజనులు సాగు చేసుకుంటున్న భూముల్లో పంట ధ్వంసం చేసిన, ఎడ్ల మల్లయ్య వైసీపీ ముఠాను అరెస్టు చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ముందు చింతలపాలెం బాధిత దళిత గిరిజనుల నిరసన కార్యక్రమంలో నాగేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ పెద్దల కాలం నుంచి చింతలపాలెంకు చెందిన మాల మాదిగ ఎరుకల కులస్తులు ఉమ్మడి గడ్డ, పోరంబోకు భూముల్లో పంటలు పండించుకుంటున్నారన్నారు. దళిత గిరిజనులు శ్రమని, డబ్బుని వెచ్చించి చేలల్లో రాయి రప్ప ఏరి, భూముల్ని సాగుకు అనుకూలం చేయడంతో, ఆ భూములపై గ్రామంలోని కమ్మ, రెడ్డి రైతుల కన్ను పడిందన్నారు. 2021లో దళిత గిరిజనులపై దాడి చేసిన కమ్మ కులస్తులను ఎస్సీ ఎస్టీ కేసులో అరెస్టు చేయించానన్నారు. క్రైమ్ నెంబర్ 155/21 కేసులో అరెస్టులు జరిగాక, కొందరు రైతులు ఈ భూములకు దూరంగా ఉన్నారన్నారు. అయితే వైసీపీ నాయకుడు ఎడ్ల మల్లయ్య వెలుగు వారి పాలెం విఆర్ఓ రమణారెడ్డి అండతో, ఉమ్మడి గడ్డ భూముల్ని సొంతం చేసుకోవాలనే దురుద్దేశంతో ఈనెల 14న, చేలోకి అక్రమంగా ప్రవేశించి సజ్జపంటను దౌర్జన్యంగా ధ్వంసం చేశాడన్నారు. 20 మంది ఎస్సీ ఎస్టీ రైతులు 16ఎకరాల్లో సాగుచేసిన సజ్జ పైరు ధ్వంసం కావడంతో, దళిత గిరిజనులకు 3 లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందన్నారు. పంటను ధ్వంసం చేసిన ట్రాక్టర్కు అడ్డుగా నిలిచిన దళిత గిరిజనులపైకి ట్రాక్టర్ దూకించారని, భూమిలోకి వస్తే చంపేస్తామని బెదిరించారని నాగేంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చింతలపాలెంలో అగ్రకుల రైతులకు భూములు ఉన్నప్పటికీ, దళిత గిరిజనులు బాగు చేసిన భూమిలో 6 ఎకరాలు ఆక్రమించారని, మరో 20 ఎకరాలు ఆక్రమించేందుకు ఎడ్ల మల్లయ్య, వీఆర్వో రమణారెడ్డి కుట్ర చేశారన్నారు. ఎడ్లమల్లయ్య ముఠాను అరెస్టు చేయాలని, వీఆర్వో రమణారెడ్డిని సస్పెండ్ చేయాలని నాగేంద్ర డిమాండ్ చేశారు. బాధితులు సోమవారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారని, ఒంగోలు ఆర్డీవోను కలెక్టర్ విచారణ అధికారిగా నియమించారన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు ప్రకాశం జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, దళిత నాయకులు కాకుమాను రవి, మక్కెన వర కుమార్, కన్నా తదితరులు పాల్గొన్నారు.

# టిఎల్ఎంను పరిశీలించిన సబ్‌కలెక్టర్ విద్యాధరి



కందుకూరు,మేజర్‌న్యూస్: జాతీయ విద్యా విధానంలో భాగంగా ఈనెల 22 నుండి 28 వరకు ఆంధ్రప్రదేశ్ లోని అన్ని పాఠశాలల్లో శిక్ష సప్తహ కార్యక్రమాలు జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో సబ్ కలెక్టర్ జి. విద్యాధరి ప్రారంభించారు. విద్యార్థులు తయారు చేసిన టిఎల్ఎం ను సబ్జెక్టుల వారీగా పరిశీలించారు విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు. ప్రతిరోజు ఒక కార్యక్రమం అన్ని పాఠశాలల్లో నిర్వహించబడతాయని ఉప విద్యాశాఖ అధికారి ప్రసాదరావు అన్నారు. విద్యార్థులలో నైపుణ్యాలను వెలికి తీయటానికి ఈ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని మండల విద్యాశాఖ అధికారి కూనం సుబ్బారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి టీచ్ టూల్ కార్యక్రమానికి వచ్చిన ఉపాధ్యాయులు మాస్టర్ ట్రైనీలు టీచర్లు ఈ కార్యక్రమాన్ని తిలకించారు. బాలురపాఠశాల కేజీబీవీ మోడల్ స్కూల్ విద్యార్థులు వారి యొక్క టియల్‌యం ప్రదర్శించారు. విద్యార్థులు టీఎల్ఎం తయారు చేయడంలో ఎంతో నైపుణ్యాన్ని ప్రదర్శించారని ఇలాంటి ప్రదర్శనలు మిగిలిన విద్యార్థులకు మార్గదర్శకం అవుతాయని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని ద్వారక రాణి, తదితర ఉపాధ్యాయునిలు కార్యక్రమాన్ని ఎంతో క్రమశిక్షణతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిసి. రవితేజ, ప్రతిభ ,రమణారెడ్డి అమూల్య, రవికుమార్లు, పాల్గొన్నారు.



# దివ్యాంగ బాలునికి శ్రవణ యంత్రాన్ని అందజేసిన కలెక్టర్ అన్సారియా

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సోమవారం కలెక్టరేట్ స్పందన హాల్లో జరిగిన మీ కోసం కార్యక్రమంలో దివ్యాంగ బాలునికి శ్రవణ యంత్రాలను ప్రకాశం జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియా అందజేశారు. మద్దిపాడు మండలం కీర్తిపాడుకు చెందిన మొండ్రు హరినాథ్ పద్మల కుమారుడు స్టీవెన్ (13) పుట్టుకతో వినపడని సమస్యతో బాధపడుతున్నాడు. ఈ సమస్య దైనందిన జీవితంతో పాటు విద్యాభ్యాసానికి తీవ్ర ఇబ్బంది కలిగిస్తుందని స్టీవెన్ తల్లి పద్మావతి గ్రీవెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ కి విన్నవించుకున్నారు. ఇందుకు స్పందించిన జాయింట్ కలెక్టర్ వారు దరఖాస్తుదారునికి శ్రవణ యంత్రం మంజూరు చేయాల్సిందిగా దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. దీనితో ఆ శాఖ సహాయ సంచాలకులు జి. అర్చన ఆధ్వర్యంలో సిబ్బంది శ్రవణ యంత్రమును సమకూర్చారు. ఈ శ్రవణ యంత్రమును కలెక్టర్ తమిం అన్సారియా వారు, వారి చేతుల మీదుగా గ్రీవెన్స్ హాల్లో బాలునికి అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాలుడు స్టీవెన్ బాగోగులను అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వరరావుతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# కార్పెంటర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చెన్నుపల్లి కోటిలింగాచారి



అద్దంకి మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్పెంటర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా అద్దంకి పట్టణానికి చెందిన చెన్నుపల్లి కోటిలింగాచారిని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ రంగబాబు, ప్రధాన కార్యదర్శి పెదపూడి నరసింహమూర్తి నియామకపత్రాన్ని ఇచ్చారు. ఆ మేరకు ఒంగోలు కార్పెంటర్స్ అసోసియేషన్ బిల్డింగ్‌లో ఆదివారం జిల్లా అధ్యక్షులు చల్లా రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి జిలాని భాష, కోశాధికారి కృష్ణమోహన్ చేతుల మీదగా ఒంగోలులో నియామక ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా కోటిలింగాచారి మాట్లాడుతూ గౌరవ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆశీస్సులు సహకారంతో అద్దంకిలో వర్క్‌షాపులు లేని కార్పెంటర్లు కు స్థలాలు మంజూరు చేయించే దశగా నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ సమావేశంలో వీరితోపాటు అద్దంకి కార్పెంటర్ అసోసియేషన్ అధ్యక్షులు తాడి చెన్నకేశవులు, గౌరవ సలహాదారులు పొన్నపల్లి మల్లికార్జున, ఏజెంట్లు ఆంజనేయులు,సెక్రటరీ నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు ఆళ్లగడ్డ వీర సుందరాచారి, మచ్చ సుబ్బారావు,మల్లవరపు మస్తాన్ని, రవీంద్ర, మహబూబ్ బాషా, సంఘ సభ్యులు పాల్గొని శాలువా ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# సీజనల్ వ్యాధుల నుంచి ప్రజలను కాపాడాలి

## నీటి పారుదల ప్రాజెక్టులను వెంటనే నిర్మించాలి

## మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలి

### సిపిఎం జిల్లా ప్లీనరీ సమావేశం తీర్మానం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధుల నుంచి ప్రజలను కాపాడాలని సిపిఎం జిల్లా ప్లీనరీ సమావేశం కోరింది. ఆపార్టీ జిల్లా ప్లీనరీ సమావేశం ఆదివారం సుందరయ్యభవన్‌లో జరిగింది. సమావేశానికి ఆపార్టీ రాష్ట్రకార్యదర్శి వి.శ్రీనివాసరావు హాజరయ్యారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలమీద చర్చించారు. ప్రజా సమస్యలమీద పలు తీర్మాణాలు చేశారు. తీర్మాణాలను సోమవారం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ పత్రికలకు విడుదల చేశారు. ప్రస్తుతం పాత తాత్కాలిక కాలువనే వెడల్పుచేసి నీటిని నడిపే పనిలో ప్రభుత్వం, అధికార యంత్రాంగం ఉందన్నారు. క్వారి కిందిభాగం నుంచి రక్షణ గోడ నిర్మించి కాలువను పునరుద్దరించడం ద్వారానే కాలువ పూర్తి స్థాయిలో ఉపయోగంలోకి వస్తుందన్నారు. ఆవిధమైన చర్యలు చేపట్టాలని కోరారు. పిసిపల్లి మండలంలో నిర్మించిన పాలేటిపల్లి రిజర్వాయర్కు కుడి, ఎడమ కాల్వలు నిర్మించడం ద్వారా సుమారు ఐదారు గ్రామాలలో 2000 ఎకరాలలో వరి పంట సాగు అవుతోందని తెలిపారు. జిల్లాలో గత 40రోజులుగా పనులు ఆపారని, పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. లేని పక్షంలో నిరుద్యోగ భృతి ఇవ్వాలని కోరారు. ఉపాధికి బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలమీద ప్లీనరీ సమావేశంలో విస్తృతంగా చర్చించామని హనీఫ్ తెలిపారు. ఆయా సమస్యల మీద ప్రజలను సమీకరించి రానున్న రోజుల్లో పోరాటాలు చేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధి హామీ వేతన బకాయిలు వెంటనే విడుదల చేయాలి

## - డ్వామా పిడికి వ్యవసాయ కార్మిక సంఘం వినతి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : గత రెండు నెలలకు పైగా పెండింగ్లో ఉన్న ఉపాధి హామీ కూలీల వేతనాలు విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా నీటి యాజమాన్య సంస్థ కార్యాలయంలో పిడి, బి. అర్జునరావుకు బకాయిల విడుదల కోరుతూ అర్జీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ కూలీలు వేతన బకాయిల కోసం వేయికళ్లతో ఎదురుచూస్తున్నారని అన్నారు. వ్యవసాయ పనులు లేక, ఉపాధి హామీ పనుల వేతనంతో జీవనం వెళ్ళబోసుకుందామంటే వాటిని ప్రభుత్వం నెలల తరబడి ఆపటం అమానుషమని అన్నారు. జిల్లాలో సుమారుగా 40 కోట్ల వేతన బకాయి ఉందని అన్నారు. తక్షణమే బిల్లులు విడుదల చేసి పేదలను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈనెల 23 మంగళవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న బడ్జెట్లో ఉపాధి హామీ చట్టానికి రెండున్నర లక్షల కోట్లు నిధులు కేటాయించాలని ఆయన కోరారు. సోమవారం జిల్లాలో సంతనూతలపాడు, మద్దిపాడు, చీమకుర్తి, నాగులుప్పలపాడు, కొండేపి, పామూరు, హనుమంతునిపాడు, సిఎస్పురం తదితర మండలాలలో ఉపాధి బిల్లుల కోసం కూలీలు నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ పీడీ, బి అర్జునరావు ఈనెల 25వ తేదీ లోపు ఉపాధి కూలీల బిల్లుల మొత్తం విడుదల చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని, ఆగిపోయిన పనులను కూడా అన్ని ప్రాంతాల్లో పునర్ ప్రారంభిస్తున్నామని తెలిపారు. బడ్జెట్ పెంపుదల విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు యడ్లపల్లి ఇర్మియ, చింతపల్లి ఏలియా పాల్గొన్నారు.

# బధిర విద్యార్థులకు భోజన వితరణ



అద్దంకి మేజర్ న్యూస్: సింగరకొండ రహదారి లోని చైతన్య బదిరుల పాఠశాలలో విద్యార్థులకు బోజన వితరణ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. జె పంగులూరు మండలం కశ్యాపురం గ్రామ మాజీ సర్పంచ్ తెలగ తోటి రాములు మూడవ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాములు ఉత్తమ సర్పంచిగా అవార్డు పొందడమే కాకుండా గ్రామ ప్రజలందరికీ అభిమాన సర్పంచిగా నిలిచారని తన కోడలు అద్దంకి జడ్పిటిసి జ్యోతి వెంకటరత్నమ్మ అన్నారు. కార్యక్రమంలో రాములు కుమారులు చిన్న వెంకటరావు, రాజేష్ కన్నా, కోడలు అద్దంకి జడ్పిటిసి జ్యోతి వెంకటరత్నమ్మ, పెద్ద బామ్మర్ది అద్దంకి మాజీ ఎంపీపీ జ్యోతి హను మంత రావు, ఏపీ ఎస్సీ ఎస్టీ బీసీ అండ్ మైనారిటీస్ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి రమేష్ బాబు,రెండవ బామ్మర్ది జ్యోతి పట్టాభి రామారావు, పాఠశాల చైర్మన్ పూనూరి ఆరోగ్యం, ప్రిన్సిపల్ పెద్దినేని సురేంద్ర, సిబ్బంది పాల్గొని నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు భోజనం అందించారు.

## శ్రీగిరిలో భక్తి శ్రద్ధలతో శ్రీవారి ఆస్థానం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో సోమవారం సాయంత్రం శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీవారి ఆస్థానం కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో కొలువు తీరిన ఉత్సవమూర్తులకు భక్తులు భక్త్యంజలులు సమర్పించారు. ఆలయ అర్చకులు వేద పండితులు శ్రీవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీరాణి, కార్యనిర్వహణ ధర్మకర్త సివి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వేంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారి తదితరులు పర్యవేక్షించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. కాగా ఈ నెల 28 వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు శ్రీవారికి సువర్ణ అష్టదళ పద్మ పాదార్చన జరుగుతుందని పాల్గొనదలచిన భక్తులు శ్రీగిరి దేవస్థానం కార్యాలయంలో సంప్రదించి పేర్లను నమోదు చేసుకోవాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

## 'మీకోసం' అర్జీలు సత్వరమే పరిష్కరించాలి :కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(మీకోసం)లో అందిన అర్జీలకు నాణ్యతతో కూడిన సత్వర పరిష్కారాన్ని అందించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని మీకోసం సమావేశ హాలు నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాతో పాటు జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, డిఆర్వో విశ్వేశ్వర రావు, ఎస్.డి.సీలు వర కుమార్, ఝాన్సీ లక్ష్మిలు హాజరై జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ దరఖాస్తులను నాణ్యతతోపాటు నిర్దేశించిన సమయంలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని వివిధ గ్రామాల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీదారులు అందించిన వినతులను పరిశీలించి నాణ్యతతో వాటి పరిష్కారానికి సంబంధించిన అర్జీని వెబ్ సైట్‌లో అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. అర్జీలను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని తెలిపారు. న్యాయ సంబంధమైన సమస్యల అర్జీలను పరిష్కరించడంలో అధికారులు తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ప్రతి అర్జీని సంబంధిత ప్రధాన అధికారులు వ్యక్తిగతంగా పరిశీలించి ఎండార్స్‌మెంట్ ఇవ్వాలని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఒక బాలునికి శ్రావణ యంత్రాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

తాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలి

ప్రత్యేకాధికారులు సంక్షేమ హాస్టళ్లు తనిఖీ చేయాలి

క్షేత్రస్థాయి పర్యటనలకు పంచాయతీ కార్యదర్శులు వెళ్ళాలి

ప్రభుత్వ అధికారుల సమావేశంలో ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి





దర్శి, మేజర్‌న్యూస్: వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధులపై వైద్య, ఆరోగ్య, పంచాయతీ, మున్సిపల్ సిబ్బంది కలసికట్టుగా సమన్వయంతో పనిచేయాలని దర్శి నియోజకవర్గ ఇంఛార్జీ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు. దర్శిలో సోమవారం సీజనల్ వ్యాధులపై జరిగిన సమావేశంలో ఆమె ప్రభుత్వ అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో డెంగ్యూ, డయేరియా, మలేరియా వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉందని దీనిపై ముందస్తు చర్యలు తీసుకోవాలని చర్చించారు. ముఖ్యంగా పట్టణంలో మురుగునీరు నిల్వ వుండే ప్రాంతాల్లో ఆయిల్‌బాల్స్ వేసి దోమల పెరుగుదలను అరికట్టాలన్నారు. మంచినీటి పైపులైన్ల లీకేజీలను గుర్తించి మరమ్మత్తులు చేయాల్సి ఉందన్నారు. దర్శి శివారు కాలనీల్లో డ్రైనేజి వ్యవస్థ సక్రమంగా లేదన్నారు. కొన్ని హోటళ్లలో ముందురోజు మాంసాహారాలను ఫ్రిజ్‌లలో పెట్టి మరుసటిరోజు వండి పెడుతున్నారని, వాటిపై నగర పంచాయతి అధికారులు తనిఖీలు చేసి అటువంటి హోటళ్లపై చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ అధ్వాన్నంగా ఉందని, ప్రతి గ్రామ పారిశుధ్యంపై పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని గ్రామాల్లో ఓవర్‌హెడ్ ట్యాంకులు, జీఎల్ఎస్ఆర్ ట్యాంకులు శుభ్రపరిచే విధంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. ఎక్కడైనా సీజనల్ వ్యాధులు సోకితే దానికి పంచాయతీ కార్యదర్శులే బాధ్యత తీసుకోవాల్సి ఉంటుందని తాను ఉన్నతాధికారులతోనూ మాట్లాడతానన్నారు. సంక్షేమ హాస్టళ్లను ప్రత్యేకాధికారులు సందర్శించి పారిశుద్ధ్యం, ఆహార పదార్థాలు తనిఖీ చేయాల్సిందిగా సూచించారు. గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత, ప్రజల ఆరోగ్యం పై కూటమి పార్టీల సభ్యులు కూడా ఎప్పటికప్పుడు ప్రభుత్వ అధికారులను అప్రమత్తం చేస్తే మంచిదని చెప్పారు. దర్శి నియోజకవర్గం ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఒక వైద్యురాలిగా తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని గొట్టిపాటి లక్ష్మి హామీనిచ్చారు.

ఈ సమావేశంలో డిప్యూటీ డిఎంహెచ్‌ఓ సుజనా, యంపిడిఓ హనుమంతరావు, తహసీల్దార్ సుజాత, ఎంఈఓ రఘురామయ్య, డాక్టర్ బ్లెసి, డాక్టర్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషన్, ఎ.ఎన్.ఎంలు, గ్రామ పంచాయతీ కార్యదర్శిలు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులకు అండగా ఉంటా :ఎమ్మెల్యే ఇంటూరి






కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణ ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ వాసవి గ్రంథాలయంలో శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కు అభినందన సభ నిర్వహించి, జీడిపప్పు మాలతో, గజమాలతో ఘనంగా సన్మానించి, నిలువెత్తు చిత్రపటాన్ని అందజేశారు. అంతకుముందు పొట్టి శ్రీరాములు, మహాత్మా గాంధీ విగ్రహాలకు ఎమ్మెల్యే నాగేశ్వరరావు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అమరజీవి విగ్రహం వద్ద నుంచి కాకుమాని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఇంటూరి నాగేశ్వరరావు తరగతి మిత్రులందరూ కలసి ప్రత్యేకంగా అలంకరించిన రథంలో గాంధీ విగ్రహం వరకు తాళ్లతోటి లాగి తమ అభిమానాన్ని చాటుకున్నారు. వేద పండితులు పూర్ణకుంభంతో, చిన్నారుల కోలాట నృత్యాలతో ర్యాలీగా గ్రంథాలయం వద్దకు చేరుకున్నారు. వినాయకుని గుడిలో ఎమ్మెల్యే నాగేశ్వరరావుకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాకుమాని ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సభా కార్యక్రమంలో శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వ రరావు మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని అన్నారు. పట్టణంలో శాంతి భద్రతలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తానని తెలిపారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా సహించబోనని హెచ్చరించారు. నియోజకవర్గంలో ఏ వ్యక్తికి సమస్య వచ్చినా ఆ సమస్య తనదిగానే పరిగణించి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తన ధ్యేయమన్నారు. జగన్మోహన్‌రెడ్డి తన జీవితంలో ముఖ్యమంత్రి కాలేరని అన్నారు. అమరావతి దేశంలోనే అత్యున్నతమైన రాజధానిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీర్చిదిద్దు తారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పల్లపోతు వెంకటేశ్వర్లు, మురారిశెట్టి సుదీర్, కొత్తూరు సుధాకర్,డాక్టర్ తన్నీరు మల్లికార్జున, తాతలక్ష్మీనారాయణ, చక్కా వెంకట కేశవరావు, కోట వెంకటనరసింహం, మురారిశెట్టి వెంకట సుబ్బారావు, బొగ్గవరపు నరసింహం,చీదేళ్ళ పిచ్చయ్య, కోట కిషోర్, బొగ్గవరపు సత్యం, రవ్వా శ్రీనివాసులు,బీసా వాణి తదితర ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## 9వ ఆలిండియా పోలీస్ జూడో క్లస్టర్ పోటీల్లో పతకాలు సాధించిన సిబ్బంది

- అభినందించిన జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ -

ఒంగోలు, మేజర్‌న్యూస్ : 9వ ఆలిండియా పోలీస్ జూడో క్లస్టర్ పోటీల్లో పతకాలు సాధించిన సిబ్బందిని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అభినందించారు. జూన్ 24 నుండి 30 వరకు అస్సాంలో జరిగిన 9వ ఆల్ ఇండియా పోలీస్ జూడో క్లస్టర్ -2024 జాతీయస్థాయి పోటీలలో ఏపీ పోలీస్‌శాఖ నుండి ప్రాతినిధ్యం వహించి బంగారం పతాకం సాధించిన కె. చరణ్ తేజ, నెల్లూరు జిల్లా, పెంచాక్ సిలాత్‌లో సిల్వర్ మెడల్ చేజిక్కించుకున్న యం.రాజశేఖర్, తైక్వాండోలో సిల్వర్ మెడల్ సొంతం చేసుకున్న కె.అరుణ్‌కుమార్, పెంచాక్ సిలాత్, కరాటే పోటీల్లో కాంస్య పతాకలు పొందిన పి.కల్పన, కరాటే పోటీలలో కాంస్యం పతాకం సాధించిన ఏ.శ్రావణి, కరాటే పోటీలలో కాంస్యం పతాకం సాధించిన టి.పావని, కరాటే పోటీలలో కాంస్యం పతాకం సాధించిన వి. ప్రియాంక, తైక్వాండో పోటీలలో కాంస్యం పతాకం సాధించిన యస్. ఫరహతుల్లాను సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జాతీయ స్థాయి జరిగిన పోటీల కోసం ఒంగోలులోని పోలీస్ డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ సెంటర్ (డిటిసి) నందు అద్భుతంగా శిక్షణ పొంది తైక్వాండో, కరాటే, పెంచాక్ సిలాత్ క్రీడాకారులు ఉత్తమ ప్రదర్శన చేసి పతకాలు సాధించారు. అలాగే భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు ఉన్నారు.



## మొక్కలు నాటిన కెనరా బ్యాంక్ సిబ్బంది



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: 77వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కెనరా బ్యాంక్ వెలిగండ్ల శాఖ వారు క్యాంపెన్లో భాగంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెలిగండ్ల సిపి నందు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పిల్లలకు పర్యావరణ ప్రాధాన్యత, చెట్లు వల్ల లాభాలు గురించి పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ మేనేజర్ తాతపూడి ప్రిన్సి, అసిస్టెంట్ మేనే జర్ ప్రసాద్, సిబ్బంది లక్ష్మయ్య, మండల విద్యాశాఖ అధికారి దాసు ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతు గుర్తింపు కార్డులకు దరఖాస్తు చేసుకోండి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: కౌలుకు భూమి సాగు చేస్తున్న కౌలు రైతులు గుర్తింపు కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని తహసిల్దార్ జై మధుబాబు అన్నారు. దళిత బహుజన్ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో సాగు కౌలుదారులకు అవగాహన ప్రచార రథాన్ని సోమవారం తాసిల్దార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు రైతుకు గుర్తింపు పొందుటకు అవసరమైన నియమ నిబంధనలు పాటించి దరఖాస్తులను వీఆర్వోలకు అందజేయాలని సూచించారు. మండలంలో పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఏవో ఫరూక్, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ మండల సమన్వయకర్త వెంకట్రావు, వీఆర్వోలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



మార్కాపురం, మేజర్‌న్యూస్: జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ బి.శరత్ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మార్కాపురంలోని శ్రీవిద్య కోచింగ్ సెంటర్ నందు సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు జన విజ్ఞాన వేదిక పట్టణ ఉపాధ్యక్షులు చెక్కిలం శ్రీధర్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ బి.శరత్ మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ప్రారంభం కావడంతో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. డెంగీ మలేరియా వంటి వ్యాధులు దోమల వల్లే వస్తాయన్నారు. దోమలు పెరిగే నీటి గుంటలపై నూనె వంటి పదార్థాలను చల్లాలన్నారు. పరిసర ప్రాంతాల్లో నీరు నిలవ లేకుండా చూసుకోవాలరు. వేడిచేసి, శుద్ధి చేసిన నీటిని మాత్రమే సేవించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు ఏనుగుల రవికుమార్ మాట్లాడుతూ మూఢనమ్మకాలను పారద్రో లాలన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యవర్గ సభ్యులు లిఉదయగిరి వెంకట్రావులి మాట్లాడుతూ నైతిక విలువలు పాటిస్తూ క్రమశిక్షణతో మెలగాలన్నారు. ఆరోగ్య విషయాలపై ముందుగానే దృష్టి సారించాల న్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు ఆర్ విప్లవ కుమార్, వి.నందగోపాల్, భవాని తదితరులు పాల్గొన్నారు.

# నివాసాల మధ్య ఉన్న మురుగునీరు తొలగించాలి



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మునిసిపాలిటీ 31వ వార్డు రోశయ్య కాలనీలో ఉన్న మురుగునీటిని తొలగించాలని కోరుతూ స్థానిక మునిసిపల్ కార్యాలయం వద్ద పట్టణ పౌర సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం చీరాల కన్వీనర్ ఎన్.బాబురావు మాట్లాడుతూ రోశయ్య కాలనీలో నివసించే ప్రజలు రోజువారి పనులు చేసుకొని జీవనం సాగించే నీరు పేదలు అని అన్నారు. వారికి 18 సంవత్సరాల క్రితం నీటి కుంటని సదును చేసి కాలనీ నిర్మిచారు. కానీ మౌళిక సదుపాయాలు కల్పించలేదన్నారు. అంతే కాకుండా మునిసిపల్ అధికారులు పట్టణంలోని 30, 31, 32 వార్డుల డ్రైనేజీ వాటర్ మొత్తాన్ని కాలనీ మీదకు వదలడంతో ఆ మురుగునీరు పారుదల అవకాశం లేక ఏళ్ల తరబడి నీళ్లు నిలబడి ఉండటం వల్ల నీరు పూర్తిగా కలుషితమై దుర్గంధం వెదజల్లుతుందని, ఆ దుర్గంధం, దోమలు, అంటు వ్యాధులతో వారు సహజీవనం సాగిచాల్సిన దుస్థితి అన్నారు. అంతేకాదు గతంలో పిల్లలు ఆడుకొంటూ మురుగునీటిలో పడి ఒక బాలుడు చనిపోయాడు అని అన్నారు. ప్రతి సంవత్సరం డెంగ్యూ బారిన పడే పతిస్థితి ఉందన్నారు. ఇటీవలే అర్థం కాని వ్యాధి సోకి ఒక యువకుడు కూడా చనిపోయిన పరిస్థితులలో కాలనీ వాసులు ఉన్నారని, వారి సమస్యలు పరిష్కా రం చేయమని అనేక సంద ర్భాలు అధికారులు విన్న వించి నప్పటికీ, మున్సిపల్ అధికారులు తాత్కాలిక చర్యలు తప్ప శాశ్వత పరిష్కారం చూపలేదు అన్నారు. అధికా రులు వెంటనే స్పందించి నివాసాల మధ్య నిల్వ ఉన్న మురుగునీటిని తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వి.భగవాన్ దాస్, ఎస్.కె జానీ, ఎమ్. సురేష్, వంశీ, రాజశేఖర్, సెల్వి తదితరులు పాల్గొన్నారు.

## కెజిఎఫ్ వ్యవస్థాపకుని సత్కరించిన మాధవప్రసాద్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కమ్మగ్లోబల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు జెట్టికుసుమకుమార్ ను నారాయణస్వామి దేవస్థానం ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్, కాకతీయ కమ్మఅన్నదాన సత్రం ప్రధానకార్యదర్శి పాములపాటి మాధవప్రసాద్ ఘనంగా సత్కరించారు. ఆదివారం రాత్రి హైదరాబాద్ హైటెక్స్ నందు జరిగిన కమ్మగ్లోబల్ ఫౌండేషన్ మహాసభల ముగింపు సందర్భంగా కెజిఎఫ్ వ్యవస్థాపకులు కుసుమ కుమార్‌ను దుశ్శాలువాతో సత్కరించి నారాయణస్వామి చిత్రపటాన్ని అందజేసి కెజిఎఫ్ అభివృద్ధికి చేస్తున్న కృషికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్య క్షేత్రం శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం సందర్శించాలని అదేవిధంగా కాకతీయ కమ్మఅన్నదాన సత్రం ద్వారా అందిస్తున్న సేవలను వివరించారు. ఈ సందర్భంగా కమ్మగ్లోబల్ ఫౌండేషన్ స్థాపించి ప్రపంచవ్యాప్తంగా ఉన్న కమ్మ సోదరులందరిని ఒకేవేదికపై వచ్చి చర్చించుకునే విధం గా కుసుమకుమార్ సేవలకు ధన్యవాదాలు తెలుపుతు న్న ట్లు మాధవప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో కెజిఎఫ్ వ్యవస్థాపకులు జెట్టి కుసుమ కుమార్, విజయవాడ నగర మేయర్ కోనేరు శ్రీధర్, కొంపల్లి సత్యం, కెయంకె అధినేత మురళీకృష్ణ, కర్ణాటక కమ్మసంఘం అధ్యక్షుడు గారపాటి రామకృష్ణ, ప్రముఖదంత వైద్యులు డాక్టర్ పి.ప్రసాద్, వెం కటరావు, మల్లికార్జున, పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి: ఎస్ఐ ప్రేమ్ కుమార్




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ద్విచక్రవాహనదారులు వాహనాలపై ప్రయాణించే సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని యస్ఐ బి.ప్రేమ్ కుమార్ అన్నారు. రాష్ట్ర హైకోర్టు, జిల్లా న్యాయసేవాధికార సంస్థ అదేశాలమేరకు పామూరు స్వయంకృషి సేవా సంస్థ డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో సోమవారం సి.ఎస్.పురం పట్టణంలోని బస్టాండు కూడలివద్ద హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యస్ఐ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వాడకంవలన తనకుటుంబం సంతోషంగా ఉంటుందని అదేవిధంగా వాహనం నడిపేవారితో పాటు వెనుక కూర్చున్నవారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రమాదాలు జరగకుండా ప్రాణాలు కాపాడుకోవచ్చని హెల్మెట్ లేనిపక్షంలో డ్రైవింగ్ లైసెన్స్ రద్దుచేసి వాహనంమీద కేసునమోదు చేస్తామని కావున ద్విచక్ర వాహనదారులు న్యాయస్థానాల అదేశాలు పాటించి తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం ప్రతిఒక్కరి భాద్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్ఐ ప్రేమ్ కుమార్, స్వయంకృషి సంస్థ అధ్యక్షుడు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్, హ్యూమన్ రైట్స్ డాక్టర్ షేక్ గౌస్ బాషా, పోలీసు సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం, ఎరువుల వినియోగంపై రైతులకు శిక్షణ



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని బొడ్డువారిపాలెం రైతు సేవా కేంద్రం నందు జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు వారు సోమవారం రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆత్మ 2024-25 ఫార్మర్ ఓరియంటెడ్ యాక్టివిటీ కింద ప్రకృతి వ్యవసాయం, భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువుల వినియోగం గురించిన అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయధికారి వి.వి.శేషమ్మ ప్రస్తుతం రైతులు ఎరువులు, పురుగు మందులు విచక్షణా రహితంగా వాడడం వలన నేల, గాలి, నీటి కాలుష్యంతో పాటు సాగు ఖర్చులు పెరిగి రైతుకు నికర ఆదాయం తగ్గిపోయిందని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులపై రైతులు అవగాహన కలిగియుండి రసాయనిక ఎరువులు, పురుగు మందుల వాడకం తగ్గించి సిఫారసు మేరకు మాత్రమే వినియోగించాలని తెలిపారు. సేంద్రియ ఎరువులు, జీవన ఎరువులు, జీవ శిలీంద్ర నాశినులు, వేప కషాయం లేదా వేప నూనె లాంటి ప్రకృతి వనరులను వినియోగించడంతో పాటు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించి వ్యవసాయాన్ని లాభసాటిగా చేసుకోవాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి పి.పావని, వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేస్తున్న పధకాల గురించి వివరించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం, భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువుల వినియోగం గురించి తెలుగులో ప్రచురించిన కరదీపికలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శైలజ రాణి, వ్యవసాయ విస్తరణ అధికారి కె.వి. సుబ్బారెడ్డి, విఏఏ డి.సుప్రజ, రైతులు పాల్గొన్నారు.

## మొగులూరు పాఠశాలలో శిక్ష శాప్తహ కార్యక్రమం



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: జిల్లా డీఈవో ఏపీసి సమగ్ర శిక్ష ఆదేశాల మేరకు శిక్ష సప్త కార్యక్రమం సోమవారం మండల పరిధిలోని మొగులూరు ప్రాథమిక పాఠశాల జనరల్ పాఠశాలలో శిక్ష శాప్తహ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి దాస్ ప్రసాద్ అక్కడ ఏర్పాటు చేసిన టిఎల్ఎం స్టాల్స్‌ను పరిశీలించి రూపకర్త జెడ్ రమణయ్యను పాఠశాల ఉపాధ్యాయులను మేరి ఫ్రాన్సిస్ అభినందించారు. ఈ కార్యక్ర మానికి టిసి కమిటీ చైర్మన్ సిఆర్ఎంటి బిఎస్ కొండల రాయుడు పాల్గొనడం జరిగినది.

## అమ్మ కృష్ణకుమారి 74 వ జయంతి



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: అమ్మ కంభంపాటి కృష్ణకుమారి జయంతి సందర్భంగా పరిశుద్ధ కార్మికులకు నూతన వస్త్ర దానం చేశారు ధనిష్ట ఫౌండేషన్ సభ్యులు. బాపట్ల పట్టణం 27వ వార్డు కొండలరావు వీధి ధనిష్ట ఫౌండేషన్ సభ్యులు ఎన్. ఆది నారాయణమూర్తి స్వగృహం నందు అమ్మ కంభంపాటి కృష్ణకుమారి 74వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్మకు, పూర్వికుల చిత్రపటాలకు పూలదం డలు వేసి నివాళులర్పించారు దంపతి సుధా అనంతరం బాపట్ల పట్టణ పురపాలక సంఘం పారిశుద్ధ కార్మికులకు అమ్మ జయంతి పురస్కరించుకొని చీర, బ్లోజ్ ముక్క, పూలు, కుంకుమ, పసుపు, గాజులు, స్వీట్లు, పులిహార అన్నిటినీ 45 మంది కార్మికులకు వితరణ చేశారు.

## శిక్షా సప్తవ్ కార్యక్రమంలో విద్యార్థులు

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలో శిక్ష సప్తవ్ కార్యక్రమాన్ని అన్ని పాఠశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు.జాతీయ విద్యా విధానంలో భాగంగా ప్రతి పాఠశాలలో తమకు వనరుల మేరకు అవస రమైన టువంటి సామగ్రిని తయారు చేసుకునే విధాన ంలో భాగంగా కింద ప్రభుత్వం ఈనెల 22 నుంచి 29 వరకు అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఈ కార్యక్రమం నిర్వ హించాలని ఆదేశించింది.అందులో భాగంగా వేమూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాల అన్నింటిలో ఉపాధ్యా యులు,విద్యార్థులచే అవస రమైన విద్యా పరిక రాలను సొంతగా తయారుచేసి ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## పొదిలి చిన్నచెరువు విధ్వంసానికి కారకులైన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలి

– సిపిఐ సెక్రటరీ వెంకటరత్నం డిమాండ్ –




పొదిలి, మేజర్‌న్యూస్: గత కొన్ని సంవత్సరాలుగా పొదిలి చిన్న చెరువు నుండి మట్టినిత్రవ్వి కోట్లరూపాయల ప్రజాధనాన్ని దోచుకుంటున్న చూసి చూడనట్లు వ్యవహరించిన సంబంధిత ఇరిగేషన్ రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ సెక్రటరీ వెంకటరత్నం డిమాండ్ చేశారు. పొదిలి చిన్న చెరువు 100 ఎకరాలకుపై చిలుకు విస్తీర్ణంలో కొంత భాగం భూకబ్జాదారుల ఆక్రమణలోకి వెళ్ళిపోగా మిగిలిన కొంత భాగాన్ని ఇలా మట్టి రూపంలో 20 అడుగులలోతు వరకు త్రవ్వి చెరువును ధ్వంసం చేసి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకున్న వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే చెరువుల చెరువు ధ్వంసానికి కారకులైన అధికారులను సస్పెండ్ చేసి వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో సంబంధిత జిల్లా అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నేటి నుంచి ప్రత్యేక ఆధార్ క్యాంపు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని చాకిచర్ల పంచాయతీ శ్రీరామపురం గ్రామంలోని ప్రాథ మిక పాఠశాల నందు ఆధార్ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిణి ఎన్.విజయ సోమవారం తెలిపారు. ఈ నెల 23 నుంచి 27 వరకు జరుగుతుందని ఆమె తెలిపారు. మండలంలోని పంచాయతీ కార్యదర్శులు ఆయా సచివాలయాల పరిధిలో చాటింపు వేయవలసిందిగా ఆమె తెలిపారు. ఆధార్ కార్డు లేని వారు ఆధార్ క్యాంపుకు వెళ్లి ఆధార్ కార్డు నమోదు చేసుకోవాల్సిందిగా ఆమె కోరారు.

## దర్శికి చేరిన సాగర్ జలాలు



దర్శి, మేజర్‌న్యూస్: ప్రజలు తాగు నీటి అవసరాలని తీర్చేందుకు సాగర్ కుడిప్రధాన కాలువ ద్వారా ప్రకాశం గుంటూరు జిల్లాలకు తాగు నీటిని అధికారులు విడుదల చేశారు. రెండు జిల్లాలకు నాలుగున్నర టి.ఎం.సిల నీటి విడుదల చేసినట్లు తెలిపారు. దర్శి బ్రాంచ్ కాలువ ద్వారా ప్రకాశం జిల్లాలోకి నీటి ప్రవాహం కొనసాగుతుంది. సుమారు 800 క్యూసెక్ల మేర నీటి ప్రవాహం కొనసాగుతున్నట్లు ఎన్.ఎస్.పి డిఈ అక్బర్ బాషా తెలిపారు. పది రోజులు పాటు నీటి పవిడుదల కొనసాగుతుందని అన్నారు. తాగునీటి చెరువులను అన్నింటిని నింపుతామని ఆయన అన్నారు. నీటి చౌర్యానికి పాల్పడితే అట్టి వారిపై చర్యలు తీసుకోనున్నట్లు డిఈ తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి

దర్శి, మేజర్‌న్యూస్: విద్యుత్ షాక్‌తో రైతు మృతి చెందిన సంఘటన అబ్బాయి పాలెంలో ఆదివారం చోటు చేసుకుంది. ఆ గ్రామానికి చెందిన చిన్న నాసరయ్య (43)పొలాలకు నీరు పెట్టేందుకు వెళ్లి మోటార్ వేస్తుం డగా విద్యుత్ తీగ తగిలి అక్కడిక్కడే మృతి చెందాడు. ఆయన ఇంటికి రాకపోవడంతో బంధువులు పొలానికి వెళ్లి చూడగా విగత జీవిగా పడి ఉన్నాడు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## పోలీసులపై జగన్ తీరు సిగ్గు చేటు

జిల్లా టిఎన్‌ఎస్‌ఎఫ్ ప్రధాన కార్యదర్శి గౌస్ బాషా



పొదిలి, మేజర్‌న్యూస్ : ఐదేళ్ల పాలనలో ప్రతిపక్ష టిడిపి, జనసేన నేతలను అనేక ఇబ్బందులకు గురి చేసి అక్రమ అరెస్టులు చేయడం మరిచిపోయారా...? అని వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని జిల్లా టిఎన్‌ఎస్‌ఎఫ్ ప్రధాన కార్యదర్శి గౌస్ బాషా ప్రశ్నించారు. అసెంబ్లీ వద్ద పోలీసులపై పులివెందుల జగన్మోహన్‌రెడ్డి మాట్లాడిన తీరును తీవ్రంగా ఖండించారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో టిడిపి, జనసేన నేతలను టార్గెట్ చేసి దాడులు, దౌర్జన్యాలు, అక్రమ అరెస్టులు చేసిన తీరును తెలుగు ప్రజలు మరిచిపోలేదన్నారు. ప్రతిపక్షంలోకి రాగానే పోలీసులపై విరుచుకపడటం చూస్తుంటే నవ్వొస్తుందన్నారు.

# ప్రజా ఫిర్యాదులకు శాశ్వత పరిష్కారం చూపుతాం : జిల్లా ఎస్పీ

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజా ఫిర్యాదులకు శాశ్వత పరిష్కారం చూపుతామని జిల్లాఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన 'మీకోసం'లో 92 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ఫిర్యాదిదారుల ప్రాతపూర్వక వినతులను ఎస్పీ స్వీకరించి వారితో ముఖా ముఖిగా మాట్లాడి వారి ఫిర్యాదుల పూర్వాపరాలు అడిగి తెలుసుకున్నారు. వాటిని చట్టపరిధిలో పరిష్కరిస్తామని వారికి భరోసా కల్పించారు. అందిన ఆయా ఫిర్యాదులపై ఎస్పీ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి ఆ ఫిర్యాదులపై తక్షణ విచారణ చేపట్టి, చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం అందించాలని, ఫిర్యాదులపై అలసత్వం వహిం చకుండా నిర్ణీత గడువులో పరిష్కారించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భూ,ఆర్థిక తగాదాలు, కుటుంబ సమస్యలు, అత్తరింటి వేదింపులు, జాబ్ మోసాలు మొదలగు ఫిర్యాదులు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, అడిషనల్ ఎస్పీ (క్రైమ్) ఎస్.వి శ్రీధర్ రావు, ప్యానెల్ అడ్వొకేట్ బి.వి. శివరామకృష్ణ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.




# ఘనంగా స్వర్ణోత్సవ జ్యోతియాత్ర

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి కృషి విజ్ఞాన కేంద్రం నందు స్వర్ణోత్సవ యాత్ర ఘనంగా జరిగింది. దేశంలో మొట్ట మొదట కె.వి.కె స్థాపించి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా జ్యోతి యాత్ర నిర్వహించారు. కందుకూరు నుండి దర్శికి చేరుకున్న స్వర్ణోత్సవ జ్యోతిని కె.వి.కె కార్యక్రమ సమన్వయ కర్త డాక్టర్ రమేష్ అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ దేశంలోనే మొట్ట మొదటిగా మార్చి 21, 1974 సంవత్సరంలో పాండిచ్చేరి ఏర్పాటు చేశారు అన్నారు. ప్రస్తుతం దేశం మొత్తంలో 731 కె.వి.కె కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.వి.కె ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జి.రమేష్, డాక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి, డాక్టర్ లీలా కృష్ణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.




# 2020 ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగుల సర్టిఫికెట్లను విచారించాలి

– 'మీకోసం'లో కలెక్టర్‌కు సుజన్ మాదిగ వినతి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : 2020 ల్యాబ్ టెక్నీషియన్ల ఉద్యోగుల సర్టిఫికెట్లు నకిలీవని, వాటిపై విచారణ చేయాలని కలెక్టరేట్ మీకోసంలో సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుజన్ మాదిగ జిల్లా కలెక్టర్‌ను కోరారు. వినతి రూపంలో వివరించారు. ఫిర్యాదుపై స్పందించి, జిల్లా వైద్యాధికారి సురేష్‌ను పిలిపించి వాటిపై విచారణ చేయాలని ఆదేశించారు. 2020 ల్యాబ్ టెక్నీషియన్ నోటిఫికేషన్‌లో 30 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వగా, వాటిలో 22 మంది అప్రెంటిషిప్ చేయకుండా, చేసినట్టుగా నకిలీ సర్టిఫికెట్లు పెట్టి ఉద్యోగాలు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వాటిలో 22 మందిలో కేవలం ఒక ఉద్యోగిని మాత్రమే విధుల నుండి తొలగించి, మిగతా వారిని ఎంక్వైరీ చేశామని, ఆ ఎంక్వైరీ రిపోర్టు ప్రభుత్వానికి నివేదిక పంపామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తాత్సారం చేస్తుందని కలెక్టర్‌తో సుజన్ మాదిగ అన్నారు. వాటిపై స్పందించి జిల్లా కలెక్టర్, తక్షణమే వాటిపై విచారణ చేయాలని, విచారణ జరిపించి వారిని విధుల నుంచి తొలగించాలని, అదేవిధంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా వైద్యాధికారితో అన్నారు.



## ప్రపంచ శాంతికోసం సంఘ కాపరులు ప్రార్థనలు చేయాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్: దేశంలో, రాష్ట్రంలో శాంతి విరజిల్లాలని, శాంతి సామరస్యాలతో ప్రజలందరూ సుఖంగా ఉండాలని కోరుతూ ప్రతి క్రైస్తవుడు ప్రార్థన చేయాలని ఒంగోలు టౌన్ డినామినేషన్ చర్చస్ యూనియన్ ప్రెసిడెంట్ పాస్టర్ ఐజాక్ బాబు, సెక్రటరీ పాస్టర్ భగవాన్ దాస్ పిలుపునిచ్చారు. నగరంలోని సుజాతనగర్‌లోని షకేను ప్రార్థన మందిరంలో నగరంలోని అన్ని ప్రాంతాల నుండి 150 మంది దాకా సంఘ కాపరులు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో టౌన్ డినామినేషన్ చర్చెస్ యూనియన్ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దైవ సందేశాన్ని ప్రతి ఒక్కరికి అందించేలా ప్రతి సంఘ కాపరి కృషి చేయాలని పేర్కొన్నారు. నెలవారీ జరిగే యూనియన్ సమావేశాలలో ప్రతి ఒక్కరూ పాల్గొనేలా చూడాలని సంఘ కాపరులకు సూచించారు. సంఘ పెద్దలు యోబు, జకర్యా, కృపారావు, దేవిడ్, శ్రీనివాసరావు, రమణ, రవికుమార్, శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఆషాడ గౌరీ పూజ

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారి దేవస్థానం నందు సామూహిక ఆషాఢ గౌరీ పూజా కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈసందర్భంగా దేవస్థానం కమిటీ అధ్యక్షులు కుందురు తిరుపతి రెడ్డి, శారద దంపతులు భక్తులకు దేవాలయ ప్రాంగణంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి పూజలలో పాల్గొన్న మహిళలకు పసుపు, కుంకుమ, గాజులు, జాకెట్ ముక్క, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి కొప్పరపు సత్యాలు, ఉపాధ్యక్షులు మారెళ్ల ఉమాకాంత్, ట్రెజరర్ తాళ్ళూరి రామ సుబ్బయ్య, సహాయ కార్యదర్శులు శింగరాజు మాలకొండేశ్వరరావు, ఉప్పాల సుబ్బారావు, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## మణికేశ్వరం గ్రామ సమస్యలను పరిష్కరించాలి

మైనారిటీ శాఖ మంత్రి యన్.ఎం.డి ఫరూక్‌ను కలిసిన మణికేశ్వరం గ్రామస్తులు

అద్దంకి మేజర్‌న్యూస్: మండలంలోని మణికేశ్వరం గ్రామంలోని పలు సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు పలువురు మంత్రి యన్.ఎం.డి ఫరూక్ ను కోరారు. ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సూచన మేరకు రాష్ట్ర మైనారిటీశాఖమంత్రి యన్.ఎం.డి ఫరూక్ ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మణికేశ్వరం గ్రామంలోని పలు సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు.మంత్రిని కలిసిన వారిలో ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరిముల్లా, ఖాజావలి, సుభాని, అబ్దుల్లా, కొత్త రవి ఉన్నారు.

